

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV — STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 18 | ఎడిటర్ : బరిగెల శివ | శుక్రవారం 19, డిసెంబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# మొరాయిస్తున్న నెట్‌వర్క్ సేవలు!






డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్




ప్రభుత్వ సాంకేతిక సేవల్లో తీవ్ర అంతరాయాలు

ఆన్లైన్ సేవలు తగ్గుముఖం పడుతున్నాయి

మీసేవా సేవల్లో ఎక్కడలేని జాప్యాలు

ఆన్‌లైన్ టెండర్లకు మాత్రం సూపర్ గా పని చేస్తున్న నెట్ వర్క్ సేవలు

"ఈ" సేవ కేంద్రాలలో పూర్తి మందకోడిగా నెట్వర్క్ సేవలు

కాల పరిమితులు దాటుతున్న ప్రజలకు న్యాయం జరగడం లేదు

ప్రజావాణిలో వినతి పత్రాలను ఆన్లైన్ చేయడంలో తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది

ప్రభుత్వ సేవలకు తీవ్ర అంతరాయాలు కల్పించబడుతున్నాయి

సర్వర్ డౌన్లతో ప్రజలు తెగ ఇబ్బంది పడుతున్నారు

గ్రామస్థాయి ప్రజలకు సేవలందించబడేది ఎలా ?

డాక్టర్ బరిగెల శివ

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న కొద్దీ నెట్వర్క్ సేవలు తగ్గిపోతున్నాయని డాక్టర్ బరిగెల శివ ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజా సమస్యల పట్ల పరిష్కార మార్గాలను చూపించే ఆన్లైన్ నెట్వర్క్ సేవలు పూర్తిగా అంతరించిపోతుండడంతో సకాలంలో ప్రజలకు సేవలు అందించబడక ఇబ్బందులు పడుతున్నారన్నారు.ప్రధానంగా చదువుకుంటున్న విద్యార్థులు కుల ఆదాయ నివాస ధ్రువపత్రాలను పొందుకోవడం కోసం మీ సేవ కేంద్రాలను సమీపిస్తూ ఆయా దృవపత్రాలను పొందు కోవాల్సి ఉంటుండగా విచారణల పేరు మీద కొంత జాప్యం నెట్వర్క్ పనిచేయకపోవడం మరికొంత జాప్యంతో విద్యార్థులు చాలా ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుంది అన్నారు.జనన ధ్రువీకరణ పత్రాలు మరణ ధ్రువీకరణ పత్రాలు పూర్తిగా నిలిచిపోయాయని మీసేవ కేంద్రాలలో అట్టి ధ్రువపత్రాలకు ఇప్పటివరకు సహాయం లభించడం లేదన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రజావాణిలో ఆన్లైన్ సర్వర్స్ సరిగా పనిచేయకపోవడం వల్ల ప్రజలు పెట్టుకుంటున్న వినతి పత్రాలకు సకాలంలో న్యాయం జరగడం లేదని దాని వల్ల ప్రజలు తీవ్రమైన నిరాశలో ఉంటున్నట్లు తెలిపారు.ప్రతి చోట ప్రభుత్వానికి ఆదాయాన్ని పెంచే నెట్వర్క్ మాత్రం సరిగా పనిచేస్తున్నాయని అదే తరహాలో ప్రజలకు సహాయపడే కాడ మాత్రం నెట్వర్క్ సరిగా పని చేయడం లేదని దానివల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వ కార్యాలయాలలో క్షేత్రస్థాయిలో

- మిగతా 2లో..



2

## నాంపల్లి కోర్టుకు హాజరైన మంత్రి సీతక్క

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నమోదైన కేసు

కరోనాను ఆరోగ్యశ్రీలో చేర్చాలని 2021లో ధర్నా

సీతక్కతో పాటు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కూడా హాజరు

## నేరస్తులకు ఉమ్మడి ఉచ్చు

ఏకమైన హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసులు

నేర నియంత్రణపై మూడు కమిషనరేట్ల కీలక సమన్వయ సమావేశం

'జీరో డిలే' విధానాన్ని పకడ్బందీగా అమలు చేయాలని నిర్ణయం

పాత నేరస్తులు, రౌడీ షీటర్లపై ఉమ్మడి నిఘాకు ఆదేశాలు

2

## పంచాయతీ ఫలితాలు మా పాలనకు గీటురాయి

రెండేళ్ల మా పాలన పట్ల ప్రజల్లో సానుకూలత

కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సైతం ఆదరించారు

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఇవే ఫలితాలు రిపీట్ అవుతాయి

బిఆర్ఎస్, బిజెపి కూటమికి 3-శాతం కూడా సీట్లు దక్కలేదు

ఇప్పటికైనా బిఆర్ఎస్ బుద్ధిగా మసలుకోవాలి

మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి



2

## విచారణలో నోరు విప్పిన ఐబొమ్మ రవి..

పైరసీ ఎలా చేశాడో చెప్పేశాడు!


శాటిలైట్ లింక్, క్యూబ్ నెట్‌వర్క్ హ్యాక్ చేసినట్లు వెల్లడి

హెచ్‌డీ హబ్ టెలిగ్రామ్ ఛానల్ ద్వారా పైరసీ లింకుల అమ్మకం

ఒక్కో లింక్‌కు 300 డాలర్ల వరకు వసూలు

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

ఐబొమ్మ వెబ్ సైట్ నిర్వాహకుడు రవి కేసు విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. పోలీసుల విచారణలో అతడు సినిమా పైరసీకి పాల్పడిన విధానాన్ని వెల్లడించాడు. టెలిగ్రామ్ ఛానల్ ద్వారా కొత్త సినిమాల పైరసీ ప్రింట్లతో వ్యాపారం చేసినట్లు ఒప్పుకున్నాడు. ఈరోజు జరిగిన విచారణలో పైరసీకి సంబంధించిన కీలక వివరాలను రవి వెల్లడించాడు. కేవలం సాధారణ ప్రింట్లే కాకుండా, ఏకంగా క్యూబ్ నెట్‌వర్క్‌ను, శాటిలైట్ లింక్‌ను హ్యాక్ చేసి సినిమాలను హెచ్‌డీ ఫార్మాట్‌లో రికార్డు చేసినట్లు తెలిపాడు. ఈ విధంగా పైరసీ చేసిన సినిమాలను అమ్మేందుకు 'హెచ్‌డీ హబ్' పేరుతో ప్రత్యేకంగా ఒక టెలిగ్రామ్ ఛానల్ ఏర్పాటు చేసినట్లు చెప్పాడు. ఈ ఛానల్‌లో పైరసీ లింకులను అప్‌లోడ్ చేసి, ఒక్కో లింక్‌కు 100 నుంచి 300 డాలర్ల వరకు వసూలు చేసినట్లు స్పష్టం చేశాడు. ముఖ్యంగా 'హిట్-3', 'కిష్కింధపురి' సినిమాలను శాటిలైట్ లింక్ ద్వారానే పైరసీ చేసినట్లు అంగీకరించాడు. ఈ నేపథ్యంలో, మూడు వేర్వేరు కేసుల్లో విచారణ నిమిత్తం నాంపల్లి కోర్టు ఇమ్మడి రవికి 12 రోజుల పోలీస్ కస్టడీకి అనుమతించింది. కోర్టు ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ పోలీసులు గురువారం చంచల్‌గూడ జైలు నుంచి అతడిని అదుపులోకి తీసుకుని విచారణ కొనసాగిస్తున్నారు.






## కోటి సంతకాల ప్రతులను గవర్నర్ కు అందజేశాం: జగన్

పీపీపీ విధానానికి వ్యతిరేకంగా కోటి సంతకాలు

గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు అందజేసిన వైఎస్ జగన్

2

ఇది దేశ చరిత్రలోనే అతిపెద్ద స్కామ్ అని తీవ్ర ఆరోపణ



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem TV

# నాంపల్లి కోర్టుకు హాజరైన మంత్రి సీతక్క

**గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నమోదైన కేసు**
**కరోనాను ఆరోగ్యశ్రీలో చేర్చాలని 2021లో ధర్నా**
**సీతక్కతో పాటు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కూడా హాజరు**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

తెలంగాణ మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఈరోజు నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరయ్యారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నమోదైన కేసు విచారణలో భాగంగా ఆమెతో పాటు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కూడా కోర్టు ఎదుట హాజరయ్యారు. 2021లో కరోనా మహమ్మారి తీవ్రంగా ఉన్న సమయంలో, కోవిడ్ చికిత్సను ఆరోగ్యశ్రీ పథకంలో చేర్చాలని డిమాండ్ చేస్తూ సీతక్క, అప్పటి ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిరాహార దీక్ష చేపట్టారు. కరోనా రోగులకు ఉచిత అంబులెన్స్ సేవలు అందించాలని, వ్యాధితో మరణించిన వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం చేయాలని వారు అప్పటి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అయితే, లాక్‌డౌన్ నిబంధనలు అమల్లో ఉండగా ఇందిరాపార్క్ వద్ద ధర్నా నిర్వహించి, కరోనా వ్యాప్తికి కారణమవుతున్నారని ఆరోపిస్తూ అప్పటి కేసీఆర్ సర్కార్ సీతక్క, బల్మూరి వెంకట్‌పై కేసు నమోదు చేసింది. ఆ కేసుకు సంబంధించిన విచారణలో భాగంగానే ఇవాళ వారిద్దరూ న్యాయస్థానం ముందు హాజరయ్యారు.

# కోటి సంతకాల ప్రతులను గవర్నర్ కు అందజేశాం: జగన్

**పీపీపీ విధానానికి వ్యతిరేకంగా కోటి సంతకాలు**
**గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు అందజేసిన వైఎస్ జగన్**
**ఇది దేశ చరిత్రలోనే అతిపెద్ద స్కామ్ అని తీవ్ర ఆరోపణ**

విజయవాడ, జై భీమ్ న్యూస్

రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడం దేశ చరిత్రలోనే అతిపెద్ద స్కామ్ అని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ విమర్శించారు. ప్రభుత్వ వైద్య కళాశాలల పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) విధానాన్ని వ్యతిరేకిస్తూ సేకరించిన కోటి సంతకాల ప్రతులను నేడు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు సమర్పించామని జగన్ వెల్లడించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన జగన్, చంద్రబాబు ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేస్తూ, రైతులను మోసం చేస్తూ, ఇప్పుడు పేదల వైద్య విద్యను కూడా దూరం చేయాలని చూస్తోందని ఆరోపించారు. ఒక్కో కాలేజీకి ఏటా రూ.120 కోట్ల జీతాలను ప్రభుత్వమే చెల్లిస్తూ, దాని నిర్వహణను ప్రైవేటుకు అప్పగించడం భారీ కుంభకోణమని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లానని తెలిపారు. ఈ ప్రైవేటీకరణ వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్య అందని ద్రాక్షగా మారుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అంతకుముందు, తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వైసీపీ ముఖ్య నేతలతో జగన్ సమావేశమయ్యారు. కేవలం రెండు నెలల్లో కోటి నాలుగు లక్షలకు పైగా సంతకాలు సేకరించడం చారిత్రాత్మకమని, ఇది ప్రజా ఉద్యమంగా మారిందని పార్టీ శ్రేణులను అభినందించారు. అనంతరం సంతకాల ప్రతులతో కూడిన వాహనాలను జెండా ఊపి లోక్‌భవన్‌కు పంపారు. సుమారు 40 మంది పార్టీ నాయకులతో కలిసి గవర్నర్‌ను కలిసిన జగన్, ప్రజల వ్యతిరేకతను ఆయనకు వివరించారు. ఈ ఉద్యమం ప్రజల నుంచి పుట్టిందని, పేదల హక్కులను కాపాడే వరకు కొనసాగుతుందని వైఎస్సార్‌సీపీ నేతలు స్పష్టం చేశారు.

# నేరస్తులకు ఉమ్మడి ఉచ్చు

**ఏకమైన హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసులు**
**నేర నియంత్రణపై మూడు కమిషనరేట్ల కీలక సమన్వయ సమావేశం**
**'జీరో డిలే' విధానాన్ని పకడ్బందీగా అమలు చేయాలని నిర్ణయం**
**పాత నేరస్తులు, రౌడీ షీటర్లపై ఉమ్మడి నిఘాకు ఆదేశాలు**



హైదరాబాద్, జై భీమ్ న్యూస్

హైదరాబాద్ మహానగరంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణలో భాగంగా మూడు కమిషనరేట్ల పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. పోలీస్ స్టేషన్ల పరిధులు, సరిహద్దులతో సంబంధం లేకుండా నేరం జరిగిన వెంటనే స్పందించేలా 'జీరో డిలే' విధానాన్ని మరింత పకడ్బందీగా అమలు చేయాలని స్పష్టం చేశారు. నేరస్తులు ఒకచోట నేరం చేసి మరో కమిషనరేట్ పరిధిలోకి పారిపోతున్న ఘటనలను అరికట్టేందుకు ఈ చర్యలు చేపట్టారు. బంజారాహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. ఈ భేటీలో సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, రాచకొండ సీపీ సుధీర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ సజ్జనార్ మాట్లాడుతూ.. పరిధుల పేరుతో పోలీసులు కాలయాపన చేయడం వల్ల నేరస్తులు తప్పించుకునే అవకాశం దొరుకుతోందన్నారు. నేరం ఎక్కడ జరిగినా, ఏ కమిషనరేట్ పరిధి అనేది చూడకుండా సమీపంలోని పోలీసులు వెంటనే స్పందించాలని ఆదేశించారు. పాత నేరస్తులు, రౌడీ షీటర్ల కదలికలపై మూడు కమిషనరేట్ల పోలీసులు సంయుక్తంగా నిఘా పెట్టాలని సమావేశంలో నిర్ణయించారు. ఇంటెలిజెన్స్ సమాచారాన్ని పరస్పరం పంచుకుంటూ వారిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. శాంతిభద్రతలతో పాటు నగరంలోని ట్రాఫిక్ నిర్వహణపైనా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మూడు కమిషనరేట్ల పరిధిలో భారీ వాహనాల 'నో ఎంట్రీ' సమయాలను ఒకేలా అమలు చేయాలని, ముఖ్యంగా రద్దీ సమయాల్లో ఈ వాహనాలను నగరం వెలుపలే నిలువరించాలని స్పష్టం చేశారు. ప్రైవేట్ ట్రావెల్ బస్సుల వల్ల తలెత్తుతున్న ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో పలువురు జాయింట్ సీపీలు, డీసీపీలు పాల్గొన్నారు.

# మొరాయిస్తున్న నెట్‌వర్క్ సేవలు

మొదటి పేజీ తరువాయి

మూలుగుతున్నాయని ప్రజలు పడుతున్న ఇబ్బందులను,సమస్యలను లేవనెత్తారు.రాష్ట్రం మొత్తంగా కొన్ని వందల కోట్లతో ప్రభుత్వ యంత్రాంగాల్లో ప్రతి చోట ఆన్లైన్ సేవలను ఆయా నెట్వర్క్ రూపంలో వినియోగించుకోవాల్సి ఉంటుండగా ఎక్కడ చూసినా నెట్వర్క్ సరిగా పనిచేయకపోవడంతో ప్రజల ఆగపాట్లు దినదినారికి పెరిగిపోతున్నాయన్నారు.

మందకోడిగా సాగుతున్న నెట్వర్క్ సేవల వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు.అధికార సేవలకు తీవ్రమైన అంతరాయాలు సృష్టించబడుతున్నది కూడా నెట్వర్క్ సేవలు సరిగా పనిచేయక పోవడం వల్లనేనని గుర్తు చేశారు.గతంలో ఆఫ్ లైన్ సేవలు కొనసాగించబడినప్పుడు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో పనులు జరిగేవని అధికారులు కూడా వీలైనంత త్వరగా వాళ్ల వద్దకు వచ్చిన వినతిపత్రాలను పరిష్కరించే వారిని గుర్తుకు చేశారు.మున్సిపాలిటీ సేవలో తీవ్ర నిర్లక్ష్యం జరుగుతుందని ఆన్లైన్ నెట్వర్క్ సేవలు తగ్గుముఖం పట్టాయని ప్రజలు సమర్పించుకుంటున్న వినతి పత్రాలకు ఆధారాలు లేకుండా పోతున్నాయని బాధ వ్యక్తం చేశారు.ఒక్కో ప్రభుత్వ నెట్వర్కులను పదుల సంఖ్యలో ప్రైవేటు వ్యక్తులు వాడకంలో కొనసాగిస్తున్నారని దానిని ప్రభుత్వాధికారులే ప్రైవేట్ వ్యక్తులతో వ్యాపారాలు కొనసాగించే విధంగా ఆన్లైన్ నెట్వర్క్ సేవలకు సంబంధించిన యూజర్ ఐడి పాస్వర్డ్ లను ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టి జబర్దస్త్ గా వ్యాపారాలు చేస్తున్నారన్నారు.వర్షాలు పడుతున్న ప్రతిసారి నెట్వర్క్ సేవలు పూర్తిగా అంతరించిపోవడం ఆన్లైన్ సేవలు ఏమాత్రం పనిచేయకపోవడం వల్ల ప్రజా సమస్యల పరిష్కారం ఏ విధంగా జరగాలన్నారు.తీవ్రమైన ఎండాకాలంలో నెట్వర్క్ సంబంధించిన కనెక్టివిటీ వైర్స్ పనిచేయకపోవడం ఆన్లైన్ సేవలకు అంతరాయం కల్పించబడుతుందన్నారు.మంచు కురిసే చలికాలంలో నెట్వర్క్ సేవలు ఏమాత్రం పని చేయడం లేదన్నారు.మంచు కారణంగా ఎక్కడ చూసినా నెట్వర్క్ ఓపెన్ కావడం లేదు అన్నారు.రిజిస్ట్రేషన్, రెవెన్యూ,మున్సిపల్ శాఖలలో ఆన్లైన్ నెట్వర్క్ సేవలు చాలామంది కోడిగా సాగుతూ ఉండడం వల్ల ప్రజల బాధలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక మౌనంగా ఉంటున్నారన్నారు.ప్రతి ప్రభుత్వ కార్యాలయాన్ని ఆన్లైన్ చేస్తుండడం వల్ల అవినీతి తగ్గిపోతుందని భావిస్తున్న తరుణంలో ఆన్లైన్ వల్లనే అత్యధిక దోపిడీ జరుగుతుందని సాంకేతిక నిపుణులు విశ్వాసంగా తెలియజేస్తున్నారన్నారు.ప్రజలను ఇబ్బందులు పెట్టడం వల్ల సకాలంలో సేవలు అందడం కొరకు నెట్వర్క్ సేవలు కొనసాగిస్తున్న వ్యక్తులకు సహాయార్థంగా డబ్బులను చెల్లించుకుంటూ వాళ్ళ సమస్యల పరిష్కారం తీర్చుకునే పరిస్థితికి వచ్చిందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ శాఖలలో నెట్వర్క్ సేవలు ఆన్లైన్ సేవలు ఎంతో నెమ్మదిగా కొనసాగుతున్నాయని ఇప్పటివరకు ఏ ప్రభుత్వ అధికారి పసిగడ్డ లేకపోతున్నారన్నారు.పైగా నెట్వర్క్ సంబంధించిన సేవల కోసం మాత్రం కోట్ల రూపాయలను అడ్డగోలుగా చెల్లిస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు.ప్రభుత్వ సేవల కోసం ఉపయోగిస్తున్న ఆన్లైన్ సేవలకు గాని నెట్వర్క్ సేవలకు గాని మీ సేవా సేవలకు గాని "ఈ" సేవా సేవలకు గాని బోలెడన్ని కోట్ల రూపాయల సొమ్మును ఖర్చు చేస్తున్నప్పుడు అదే తరహాలో ప్రభుత్వం చెల్లిస్తున్న రుసుముకు సరిసమానంగా ప్రజలకు మేలు ఎందుకు జరగడం లేదన్నారు.పైసా ఖర్చు లేకుండా ఆఫ్లైన్ సేవలను కొనసాగించినప్పుడు ఎలాంటి ఇబ్బందులు లేవన్నారు.సమాజంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయాలనే క్రమం గొప్పదైనప్పటికిని గ్రామస్థాయి ప్రజలు నిరుపేదలు పట్టణాలవైపు అడుగులు వేస్తూ ఆన్లైన్ సేవలను నెట్వర్క్ సేవలను ఉపయోగించుకోవాల్సి వస్తుందని దానివల్ల ప్రజల జీవన విధానం తీవ్రమైన నిరాశలో కొనసాగుతుందన్నారు.గతంలో అధికారులే గ్రామ గ్రామాన తిరుగుతూ ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించే వారిని ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానం పెరగడంతో ప్రజలే అధికార కార్యాలయం చుట్టూ పిచ్చోళ్ళలాగా తిరుగుతున్నప్పటికిని పనులు మాత్రం సకాలంలో జరగడం లేదన్నారు.ప్రజా సేవకు ఆటంకాలు కల్పించబడుతున్న నెట్వర్క్ సేవలకు ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం చొరవ చూపాలన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక 11 సంవత్సరాలుగా ప్రతి ప్రభుత్వ శాఖలో ఎన్ని విధాల నెట్వర్క్ సేవలు ఉపయోగిస్తున్నారో వాటిని ఏఏ సంస్థల ద్వారా కొనుగోలు చేస్తున్నారో ప్రతి నెట్వర్క్ సేవపై ఖర్చు ఆదాయం అప్పు రాబడి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాల్సి ఉందన్నారు.కొన్ని ప్రభుత్వ శాఖలలో నెట్వర్క్ వాడకంలో లేకపోయినా డబ్బులు చెల్లిస్తూ బిల్లులు పెట్టుకుంటున్నారని అది కూడా ఒక వ్యాపారంలా సాగుతుందని తెలిపారు.ఎలాంటి సమయాల్లో నైనా పేద ప్రజలకు సేవలందించబడే సాధారణ నెట్వర్క్ సేవలు మాత్రం అంతరాయాలు కల్పించబడకుండా నిరంతరం కొనసాగించబడాలని వాటిని జాగ్రత్తగా పసిగడుతూ ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వానిది ప్రభుత్వాధికారులదేనని గుర్తు చేశారు.అదే తరహాలో ప్రైవేటు వ్యక్తులు సంబంధం లేని వ్యక్తులు ప్రభుత్వ నెట్వర్క్ సేవలను ఉపయోగిస్తూ వ్యవస్థలను దిగజారుస్తున్న విధానాన్ని తక్షణమే పసిగడుతూ వీలైనంత త్వరగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని ప్రభుత్వ యంత్రాంగాల అధికారులకు మరొక్కసారి గుర్తు చేశారు.

# రాష్ట్రంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ

**దేశంలో అతిపెద్ద స్కాం అన్న జగన్**
**కోటి సంతకాల సేకరణ దస్త్రాలు గవర్నర్‌కు అందచేత**
**ఈ పోరాటం ఇంతటితో ఆగదని స్పష్టీకరణ**
**కోర్టులో కేసు వేస్తామని జగన్ హెచ్చరిక**

విజయవాడ, డిసెంబర్18(జై భీమ్ న్యూస్):

రాష్ట్రంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ దేశంలో అతిపెద్ద స్కాం అని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సేకరించిన కోటి సంతకాల సేకరణ ప్రతులను గురువారం విజయవాడలోని లోక్‌భవన్‌లో గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు అందించారు. అనంతరం లోక్‌భవన్ వద్ద వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడారు. 'మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణతో చంద్రబాబు చేస్తున్న అన్యాయాన్ని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా రాష్ట్ర ప్రజల ఆకాంక్షను కూడా ఆయనకు తెలియజేశాం. ఈరోజు ఒక చారిత్రక ఘట్టం. ఏకంగా 1,04,11,136 సంతకాలు. దేశ చరిత్రలో కూడా ఇలాంటి ఉద్యమం జరిగి ఉండదేమో?. గత అక్టోబరు 7న ప్రజా ఉద్యమ కార్యాచరణ ప్రకటించాం. ఆ తర్వాత అక్టోబరు 10 నుంచి ఈనెల 10 వరకు ప్రతి గ్రామం, పట్టణం, ప్రతి వార్డులో రచ్చబండ కార్యక్రమం ద్వారా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ.. వారిని ఉద్యమంలోకి తీసుకువచ్చాం. వాళ్ల సంతకాలు తీసుకున్నాం అని అన్నారు. నవంబర్ 12న ఒకసారి, మళ్లీ ఈనెల 10న మరోసారి అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో భారీ ర్యాలీలు నిర్వహించాం. డిసెంబరు 10న ర్యాలీల తర్వాత కోటి సంతకాల పత్రాలను జిల్లా కేంద్రాలకు తరలించాం. అక్కడ డిసెంబరు 15న ర్యాలీలు నిర్వహించి, వాటిని ప్రజలకు చూపాం. ఆ తర్వాత వాటన్నింటినీ పార్టీ కేంద్ర కార్యాలయానికి తరలించి, గురువారం గవర్నర్‌కి చూపించాం. ఆ విధంగా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ప్రజల నిరసన, వారి మనోభావాలను వివరించామని అన్నారు. ఈరోజు మీ అందరి ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని గట్టిగా ప్రశ్నిస్తున్నాను. మనం తీసుకునే నిర్ణయాలు భవిష్యత్ తరాలకు ఎలాంటి ప్రభావం పడుతుందన్నది ఆలోచన చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం స్కూల్స్ ఎందుకు నడుపుతుంది? దేశంలో అన్ని చోట్ల స్కూళ్లు, ఆస్పత్రులు, ఆర్టీసీ బస్సులను ప్రభుత్వమే ఎందుకు నడుపుతుందో ఆలోచించారా? రాష్ట్ర ప్రభుత్వమే వీటిని నడపకపోతే పేద, మధ్య తరగతి వారు ప్రైవేటును ఆశ్రయించలేక నష్టపోతారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని ఒక బాధ్యతగా భావించి నిర్వహిస్తాయి. ఇలా అన్నీ ప్రైవేటీకరిస్తూ పోతే, దోపిడికి చెక్ పడదు. ప్రజా సేవలు పొందాలంటే ఆస్తులు అమ్ముకోవాల్సి వస్తుంది. కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఇన్‌పేషెంట్‌గా చేరాలంటే కనీసం రూ.5 వేలు ఛార్జ్ చేస్తారు. కనీస వసతుల రూమ్ కావాలంటే రోజుకు రూ.10 వేలు, ఐసీయూలో రోజుకు కనీసం రూ.50 వేలు చెల్లించాల్సి ఉంటుంది. అందుకే మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ప్రభుత్వ అసంబద్ధ నిర్ణయం. మా ప్రభుత్వ హయాంలో ప్రతి పార్లమెంటు నియోజకవర్గాన్ని జిల్లాగా చేయడంతో పాటు, ప్రతి జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజీకి శ్రీకారం చుట్టాం. ఎక్కడైనా మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తే, అక్కడ టీచింగ్ ఆస్పత్రి అందుబాటులోకి వస్తుంది. అప్పుడు ఆ ఆస్పత్రిలో, మెడికల్ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు, నర్సులు అందరూ అందుబాటులో ఉంటారు. దీంతో పేదలకు ఉచితంగా సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుతాయి. దాని వల్ల చుట్టుపక్కల ఉన్న ప్రైవేటు ఆస్పత్రులు ఇష్టం వచ్చినట్లు ఛార్జ్ చేయలేవు. మేము నాడు తలపెట్టిన 17 మెడికల్ కాలేజీలు ప్రారంభమైతే, మన పిల్లలకు మరిన్ని మెడికల్ సీట్లు అందుబాటు లోకి వస్తాయి. దాని వల్ల వైద్య విద్య కోరుకునే పేద విద్యార్థులకు న్యాయం జరుగుతుందని జగన్ అన్నారు. ఇప్పుడు చంద్రబాబు ఆ పని చేయకపోగా, కొత్త మెడికల్ కాలేజీలను ప్రైవేటీకర్దిస్తూ, స్కామ్‌లు చేస్తున్నారు. స్కామ్‌ల విషయంలో చంద్రబాబు నాలుగు అడుగులు ఎక్కువ వేస్తున్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఒక స్కామ్ అయితే, ఆ తర్వాత రెండేళ్ల పాటు, ఆ కాలేజీల సిబ్బందికి ప్రభుత్వం జీతాలు ఇవ్వడం మరో స్కామ్. అంటే అక్కడున్న భూమి, భవనాలు, పని చేసే వారంతా ప్రభుత్వ ఉద్యోగులు. కానీ, నిర్వహణ మాత్రం ప్రైవేటువారిది. అంటే ఖర్చు ప్రభుత్వానిది. సంపద ప్రైవేటువారికి. ఒక మెడికల్ కాలేజీలో జీతాలు ఏడాదికి కనీసం రూ.60 కోట్లు. రెండేళ్లకు రూ.120 కోట్లు. అంటే ఆ లెక్కన 10 మెడికల్ కాలేజీల సిబ్బందికి రెండేళ్లపాటు జీతంగా కనీసం రూ.1200 కోట్లు అవుతుంది. ఇలాంటి స్కామ్‌లు దేశంలో ఎక్కడా ఉండవన్నారు. మా హయంలో ప్రతి చోట 50 ఎకరాలు ఉండేలా 17 మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుట్టాం. వాటికి నాబార్డ్, ఇతర బ్యాంకులు, కేంద్ర ప్రభుత్వ నిధులు టైఅప్ చేశాం. వాటిలో 7 కాలేజీలు పూర్తి చేశాం. అవి ఇప్పుడు రన్నింగ్‌లో ఉన్నాయి. వాటి ద్వారా 800 మెడికల్ సీట్లు అందుబాటులోకి వచ్చాయి. మిగిలిన కాలేజీలు పూర్తి చేసేందుకు ఐదేళ్లలో రూ.5 వేల కోట్లు అవసరం. రూ.2 లక్షల కోట్ల బడ్జెట్ ఉన్న రాష్ట్ర ప్రభుత్వం కనీసం ఆ మాత్రం నిధులు ఖర్చు చేయలేదా అని ప్రశ్నించారు. పోనీ మీరు ఖర్చు చేయలేకపోతే వదిలేయండి. మేం వచ్చాక వాటిని పూర్తి చేస్తాం. చంద్రబాబుకు గట్టిగా తగిలేట్టుగా గవర్నర్ దృష్టికి అన్ని విషయాలు తీసుకెళ్లాం. మెడికల్ కాలేజీలు పూర్తి చేస్తే, మాకు క్రెడిట్ దక్కుతుందన్న అక్కసుతో చంద్రబాబు పేదలకు నష్టం చేస్తున్నారు. మరోవైపు ప్రైవేటీకరణతో స్కామ్‌లు చేస్తున్నారు. నిజానికి ఆ మెడికల్ కాలేజీలన్నీ భవిష్యత్‌లో లక్ష కోట్ల ఆస్తి అవుతాయి. ఇంకా కొన్ని కోట్ల మందికి ఉచిత వైద్యం అందిస్తూ, వెల కట్టలేని సేవలందిస్తూ కోట్లాది మందికి వెలుగులు నింపుతాయన్నారు. మా ఈ పోరాటం ఇంతటితో ఆగదు. గవర్నర్‌కి కోటి సంతకాలు చూపించాం. ఇక్కడి నుంచి రేపు కోర్టులో పిటిషన్ వేస్తాం. అక్కడ కూడా ఈ కోటి సంతకాలు చూపిస్తాం. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తాం. చంద్రబాబు తోలు మందం కాబట్టి ఆయన మారకపోవచ్చు. కాబట్టి అందరూ కలిసి రావాలి. అందరం కలిసికట్టుగా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను అడ్డుకుందాం. మనం ఇప్పుడు ఆ పని చేయకపోతే, రేపొద్దున వైద్యం కోసం ఒక్కొక్కరు రూ.4 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు చెల్లించాల్సి వస్తుంది. గవర్నర్ కానీ, మనసున్న ఏ వ్యక్తికి కానీ చంద్రబాబు చేసేది తప్పు అని అర్థమవుతుంది. ఇదే గవర్నర్ ఇంట్లో పని చేసే వ్యక్తులు మెడికల్ కాలేజీకి వెళ్తే ఉచితంగా వైద్యం అందుతుంది. గవర్నర్‌ది మంచి మనసు. ఆయన అన్నీ అర్థం చేసుకున్నారు. మెడికల్ కాలేజీలను కాపాడుకునేందుకు ప్రతి ద్వారం తొక్కుతాం. కోర్టుల ద్వారా వీటిని అడ్డుకునే ప్రయత్నం చేస్తాం. ఇంకా ఉద్యమమూ కొనసాగుతుంది. ఎందుకంటే ఇది కచితంగా స్కామ్. అన్నీ ప్రభుత్వానివే. అప్పగించేది మాత్రం ప్రైవేటు వ్యక్తులకా?. ఎన్నికల ముందు ఏం చెప్పారు? బిర్యానీ పెడతామని నమ్మించారు. కానీ, ఈరోజు అవేవీ లేవు. చదువుకుంటున్న పిల్లలకు ఫీజు రీయింబర్స్ లేదు. దాంతో వారు చదువులు మానేస్తున్నారు. ఆరోగ్యశ్రీ లేదు. నెట్‌వర్క్ ఆస్పత్రులకు బకాయిలు ఇవ్వడం లేదు. విశాఖలో మా హయాంలో రిషికొండపై రూ.230 కోట్లతో బ్రహ్మాండమైన బిల్డింగ్ నిర్మిస్తే, అది ఇప్పుడు నగరానికే తలమానికంగా ఉంది. అయినా దానిపై పిచ్చి విమర్శలు చేస్తున్నారు. విశాఖలో ఒకరోజు నిర్వహించిన యోగా డే కోసం అంత కంటే ఎక్కువే ఖర్చు చేశారు. మ్యాట్లు మొదలు మిగిలిన సామాగ్రి కొనుగోలులోనూ తీవ్ర అవినీతికి పాల్పడ్డారని వైఎస్ జగన్ గుర్తు చేశారు. జగన్ వెంట మాజీమంత్రులు విడుదల రజని తదితరులు ఉన్నారు.

## తెలంగాణ సర్కార్‌కు భారీ ఊరట

న్యూఢిల్లీ,డిసెంబర్18(జై భీమ్ న్యూస్) :

సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి భారీ ఊరట లభించింది. రూ.15 వేల కోట్ల విలువైన భూములపై సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. వనస్థలిపురం దగ్గర ఉన్న 102 ఎకరాల భూమి తెలంగాణ రాష్ట్ర పరిధిలోని అటవీ శాఖదేనని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. దాదాపు 20 ఏళ్లుగా ఈ భూమిపై వివాదం కొనసాగుతోంది. హైదరాబాద్ వనస్థలిపురం సమీపంలోని సాహెబ్‌నగర్ వద్ద ఉన్న 102 ఎకరాల భూమి తెలంగాణ అటవీశాఖదేనని తేల్చింది. ఈ భూమిపై యాజమాన్య హక్కులు కోరుతూ నిజాం, సాలార్ జంగ్, మీరాలం వారసులమంటూ పలువురు న్యాయస్థానంలో పిటిషన్లు దాఖలు చేశారు. గతంలో పిటిషన్లు వేసిన 260 మందికి అనుకూలంగా హైకోర్టు తీర్పు ఇచ్చింది. హైకోర్టు తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో అప్పీలు చేసింది. సుదీర్ఘ విచారణ అనంతరం జస్టిస్ పంకజ్ మిత్తల్, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టిల ధర్మాసనం.. ఇది పూర్తిగా అటవీ భూమి అని రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి హక్కులు కల్పిస్తూ తీర్పు ఇచ్చింది. తీర్పు వెలువడిన 8 వారాల్లో రిజర్వ్ ఫారెస్ట్‌గా నోటిఫై చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సుప్రీంకోర్టు ఆదేశించింది. నోటిఫికేషన్ ప్రతిని సుప్రీంకోర్టు రిజిస్ట్రీకి పంపాలని ధర్మాసనం ఆదేశించింది.సుదీర్ఘ విచారణ తర్వాత ద్విసభ్య ధర్మాసనం తాజాగా తీర్పు వెలువరించింది. అది పూర్తిగా అటవీ భూమి అని.. దానిపై రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి హక్కులు ఉన్నాయని తేల్చి చెప్పింది. భూమిపై రాష్ట్ర ప్రభుత్వానికి హక్కులు కల్పిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. తీర్పు వెలువడిన 8 వారాల్లో ఆ 102 ఎకరాలను రిజర్వ్ ఫారెస్ట్‌గా నోట్ఫి÷ చేయాలని సీఎస్‌కు ఆదేశాలు జారీ చేసింది. నోటిఫికేషన్ కాపీని సుప్రీంకోర్టు రిజిస్ట్రీకి పంపాలని ధర్మాసనం సూచించింది. దీంతో 2 దశాబ్దాలుగా కొనసాగుతున్న భూ వివాదం ఓ కొలిక్కి వచ్చింది.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
జనరల్ న్యూస్
శుక్రవారం, డిసెంబర్, 19, 2025


# అధికారుల సమన్వయంతో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్

**వరంగల్, 18 డిసెంబర్ 2025 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

అధికారుల సమన్వయంతో విధులు నిర్వర్తించడంతో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ అన్నారు. గ్రామ పంచాయితీ ఎన్నికలు విజయవంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా పూర్తికావడంతో డీసీపీలు అంకిత్ కుమార్, రాజమహేంద్ర నాయక్, కవిత పోలీస్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రకటన తేదీ నుంచే డీసీపీ స్థాయి నుంచి హెూంగార్డ్ స్థాయి వరకు ప్రతి ఒక్కరూ ముందస్తు ప్రణాళికతో సమన్వయంగా పనిచేశారని తెలిపారు. పోలింగ్ సమయంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సమర్థవంతమైన బందోబస్తు నిర్వహించడంలో పోలీస్ అధికారులు, సిబ్బంది కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయడంలో అంకితభావంతో పనిచేసిన పోలీస్ కమిషనరేట్ అధికారులు, సిబ్బందందరికీ ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.



# పంచాయతీ ఫలితాలు మా పాలనకు గీటురాయి

రెండేళ్ల మా పాలన పట్ల ప్రజల్లో సానుకూలత
కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సైతం ఆదరించారు
వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఇవే ఫలితాలు రిపీట్ అవుతాయి
బిఆర్ఎస్, బిజెపి కూటమికి 3-శాతం కూడా సీట్లు దక్కలేదు
ఇప్పటికైనా బిఆర్ఎస్ బుద్ధిగా మసలుకోవాలి
మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,డిసెంబర్18(జై భీమ్ న్యూస్):**

మూడు దశల్లో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అద్భుతమైన ఫలితాలను సాధించిందని.. 2029 అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇవే ఫలితాలు పునరావృత మవుతాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మా రెండేళ్ల పాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పు ఈ ఫలితాలని ఆయన అభివర్ణించారు. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. పార్టీ విజయం కోసం కష్టపడిన కాంగ్రెస్ కార్యకర్తలందరి కీ ధన్యవాదాలు తెలిపారు. జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, ఉత్తమ్ కుమార్ రెడ్డిచ దామోదర్ రాజనర్సింహలతో కలిసి సీఎం మాట్లాడారు. మూడు విడతల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అద్భుత ఫలితాలు సాధించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించిన ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ గెలుపునకు కష్టపడిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు శుభాకాంక్షలు చెప్పారు. ఈ పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించిన అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. 12,702 పంచాయతీలకు గాను 7,527 పంచాయతీల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచిందన్నారు. 808 కాంగ్రెస్ రెబల్స్ నెగ్గారని వివరించారు. 66 శాతం ఫలితాలను కాంగ్రెస్ సాధించిందని తెలిపారు. 3,511 కాంగ్రెస్ , 710 బీజేపీ మొత్తంగా 33 శాతం గెలిచాయని పేర్కొన్నారు. 94 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఎన్నికలు జరిగాయని.. 87 నియోజక వర్గాల పరిధిలో కాంగ్రెస్ మెజారిటీ సాధించిందని స్పష్టం చేశారు. పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయన్నారు. తమ ప్రభుత్వంపై ప్రజలు సంపూర్ణ విశ్వాసం కనబరిచారని ధీమా వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ కూటమిగా పోటీ చేశాయని ఆరోపించారు. ÷ఖఆర్ఎస్, బీజేపీ కూటమికి 33శాతం విజయాలు మాత్రమే దక్కాయన్నారు. బీఆర్ఎస్‌కు 3,511 సర్పంచ్ స్థానాలు, బీజేపీ 710 చోట్ల గెలిచాయని చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీ కూటమికి 4,221 స్థానాలు మాత్రమే దక్కాయని సీఎం రేవంత్ తెలిపారు. ఇటీవల ప్రజాపాలన రెండేళ్ల సంబురాలు నిర్వహించుకున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలోని 12వేలకు పైగా గ్రామపంచాయతీల్లో ఎన్నికలు ప్రశాంతంగా, ప్రజాస్వామ్య బద్ధంగా జరిగాయి. ఎన్నికలు సజావుగా నిర్వహించిన అధికారులకు అభినందనలు తెలిపారు. దాదాపు 146 గ్రామ పంచాయతీలు (ఒక శాతం) సీపీఐ, సీపీఎం, ఇతరులు గెల్చుకున్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లయిన తర్వాత జరిగిన ఎన్నికల్లోనూ ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలు మా రెండేళ్ల పాలనపై తీర్పుగా భావిస్తున్నాం అని సిఎం అన్నారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే పెద్దల సూచనను పాటిస్తాం. కానీ, ప్రతిపక్షంలో ఉన్న వారికి ఇంకా అహంకారం తగ్గలేదు. ఇప్పటికైనా ప్రజా తీర్పును గౌరవించి.. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు సహకరించాలని రేవంత్ రెడ్డి అన్నారు. పేదలకు మేం అందిస్తున్న సంక్షేమ పథకాలే మా విజయానికి కారణం. ఈ ఫలితాలను చూసి భారత రాష్ట్ర సమతి నేతలు అద్భుతం అంటున్నారు. సంతోషం.. మీరు కోరుకున్నట్టే ఈ అద్భుతం 2029లో కూడా జరుగుతుంది. 2/3 మెజార్టీతో 2029లో కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వస్తుంది. 1/3తో భారత రాష్ట్ర సమితి ఉంటే.. 2/3 మెజార్టీతో కాంగ్రెస్ ఉంటుంది. ఈ తీర్పు 2029లో కూడా పునరావృతం కాబోతోందని సీఎం అన్నారు.

# మృతుల కుటుంబాలకు రాజ్ కుమార్ పరామర్శ



**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**

ఐనవోలు మండలంలోని రాంనగర్ గ్రామానికి చెందిన బుర్ర నవీన్,బుర్ర కళ్యాణ్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు.వర్ధన్నపేట నియోజకవర్గ శాసన సభ్యులు కె.ఆర్.నాగరాజు ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ నాయకులు బుర్ర రాజ్‌కుమార్ గౌడ్ రెండు కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో రాంనగర్ గ్రామ సర్పంచ్ ఆకులపెల్లి స్వాతి,గ్రామపార్టీ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి,కాంగ్రెస్ నాయకులు బొమ్మినేని రాకేష్ రెడ్డి,బుర్ర రాజశేఖర్ గౌడ్,వల్లాల నాగయ్య,బుర్ర యాదగిరి, ఆరెల్లి లక్ష్మయ్య,ఎల్లకుమార్, రంగారెడ్డి, బాలమల్లు, బర్ల యాదగిరి, ఆకులపెల్లి యాకయ్య,మాడిక రాజు,బర్ల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# పీ.డీ.ఎస్.యూ రాష్ట్ర 23వ మహాసభల గోడపత్రికల ఆవిష్కరణ




**వరంగల్, 18 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

జనవరి 05, 06, 07 తేదీలలో వరంగల్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న పీ.డీ.ఎస్.యూ రాష్ట్ర 23వ మహాసభల గోడపత్రికలను గురువారం కాకతీయ విశ్వవిద్యాలయం గేట్ నెంబర్%-%1 ఎదుట ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీ.డీ.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు మాట్లాడుతూ, 1970వ దశకంలో జార్జిరెడ్డి ప్రేరణతో ఆవిర్భవించిన పీ.డీ.ఎస్.యూ గత 50 సంవత్సరాలుగా శాస్త్రీయమైన, సమానమైన విద్యా విధానం కోసం నిరంతరం పోరాటాలు చేస్తోందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను వ్యాపారంగా మారుస్తూ ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను నిర్వీర్యం చేస్తున్నాయని విమర్శించారు. దీని వల్ల పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య పరిరక్షణ కోసం బలమైన విద్యార్థి ఉద్యమాలు నిర్మించాలని, వరంగల్‌లో జరగనున్న రాష్ట్ర 23వ మహాసభలను జయప్రదం చేయాలని విద్యార్థులు, మేధావులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీ.డీ.ఎస్.యూ రాష్ట్ర నాయకులు ఎం.గణేష్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు గుర్రం అజయ్, మర్రి మహేష్, నాయకులు దత్తాత్రి, నితేష్, శ్వేత, శోభిత, పవన్, రమణ, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# శీతాకాలంలో స్ట్రోక్ ప్రమాదం పెరుగుతుంది

మెడికేర్ వైద్యులు హెచ్చరిక



**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**

శీతాకాలంలో ముఖ్యంగా వృద్ధులు మరియు అధిక రక్తపోటు, మధుమేహం మరియు గుండె జబ్బులు ఉన్నవారిలో స్ట్రోక్ (మెదడు దెబ్బతినడం) కేసులు పెరుగుతున్నాయని మెడికేర్ ఆసుపత్రుల వైద్యులు హెచ్చరించారు. "శీతాకాలంలో రక్త నాళాలు కుంచించుకుపోతాయి, ఇది రక్తపోటును పెంచుతుంది. ఇది స్ట్రోక్ అవకాశాలను పెంచుతుంది. ఈ సమయంలో స్ట్రోక్ లక్షణాలతో అత్యవసర విభాగానికి ఎక్కువ మంది రోగులు వస్తున్నారు" అని మెడికేర్ హాస్పిటల్స్‌లోని అత్యవసర విభాగం అధిపతి (ఇ ఆర్ హెడ్) డాక్టర్ కుశాల్ తెలిపారు. "శీతాకాలంలో ప్రజలు తక్కువ నీరు తాగుతారు, దీనివల్ల రక్తం చిక్కగా అవుతుంది. అదనంగా, జ్వరం మరియు శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు శరీరంలో మంటను పెంచుతాయి, రక్తం గడ్డకట్టే ప్రమాదాన్ని పెంచుతాయి" అని ఐసియు అధిపతి డాక్టర్ నిత్య వివరించారు. "స్ట్రోక్ ఒక వైద్య అత్యవసర పరిస్థితి. గోల్డెన్ అవర్‌లోపు ఆసుపత్రికి చేరుకోవడం వల్ల ప్రాణాలను కాపాడవచ్చు మరియు శాశ్వత వైకల్యాన్ని తగ్గించవచ్చు. ప్రజలలో అవగాహన మరియు తక్షణ చికిత్స చాలా అవసరం." శీతాకాలంలో ప్రజలు తమ రక్తపోటును క్రమం తప్పకుండా తనిఖీ చేసుకోవాలని, పుష్కలంగా నీరు త్రాగాలని, తీవ్రమైన చలికి నేరుగా గురికాకుండా ఉండాలని, వైద్యుడు సూచించిన మందులను క్రమం తప్పకుండా తీసుకోవాలని, ముఖం వాలిపోవడం, చేయి లేదా కాలు బలహీనత, మాట్లాడటంలో ఇబ్బంది, అకస్మాత్తుగా దృష్టి కోల్పోవడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆసుపత్రికి వెళ్లాలని వైద్యులు సూచించారు. స్ట్రోక్ హెల్ప్‌లైన్ నంబర్: స్ట్రోక్ సంబంధిత అత్యవసర పరిస్థితుల్లో, తక్షణ సహాయం కోసం ప్రత్యేక స్ట్రోక్ హెల్ప్‌లైన్ నంబర్ 8867026161ను సంప్రదించవచ్చు అని తెలిపారు.

# ఎన్నికల విధుల్లో అకాల మరణం పొందిన వెంకటాపురం ఎంపీడీఓ రాజేంద్రప్రసాద్

ఘనంగా సంతాపం తెలిపిన జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాలు

**ములుగు జిల్లా, 18 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

ములుగు జిల్లాలో నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల విధుల్లో భాగంగా వెంకటాపురం (ఎన్) మండలంలో విధులు నిర్వహిస్తున్న సహాయ జిల్లా ఎన్నికల అధికారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) రాజేంద్రప్రసాద్ గుండెపోటుతో అకాలంగా మృతి చెందడం తీవ్ర విషాదాన్ని కలిగించింది. విధి నిర్వహణ సమయంలో గుండెపోటు రావడంతో వెంటనే స్థానికంగా చికిత్స అందించినప్పటికీ, గుండెపోటు తీవ్రత అధికంగా ఉండటంతో ఆయన ఆకస్మికంగా మృతి చెందారు. ఈ ఘటనపై ములుగు జిల్లా అధికారులు, పంచాయతీ రాజ్ శాఖ ఉద్యోగులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సంతాప సభలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి %ం% అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్ రావు మాట్లాడుతూ, జిల్లా కేంద్రానికి దూరంగా ఉన్న మండలంలో ఎన్నికల విధుల్లో నిబద్ధతతో పని చేస్తూ, ఎన్నికల చివరి రోజున అకాల మరణం చెందడం అత్యంత బాధాకరమని అన్నారు. రాజేంద్రప్రసాద్ కుటుంబానికి ప్రభుత్వపరంగా రావలసిన అన్ని బెనిఫిట్స్ వీలైనంత త్వరగా అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ములుగు జిల్లా ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసీ కన్వీనర్ %ం% తెలంగాణ ఉద్యోగుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మడుగూరీ నాగేశ్వరరావు మాట్లాడుతూ, గత 35 సంవత్సరాలుగా పంచాయతీ రాజ్ శాఖలో సేవలందిస్తూ, ఎన్నికల విధుల్లో నిబద్ధతతో పనిచేస్తున్న ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ ఆకస్మిక మరణం చాలా బాధాకరమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల ప్రకారం (జీవో నం.7, తేది: 22-01-2022) ఎక్స్‌గ్రేషియా వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ పంచాయతీ రాజ్ ఉద్యోగుల సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు బర్మావత్ శ్రీనివాస్ మాట్లాడుతూ, ఈ ఆకస్మిక ఘటన పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, రాజేంద్రప్రసాద్ కుటుంబానికి పంచాయతీ రాజ్ ఉద్యోగుల సంఘం అండగా నిలుస్తుందని తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తుల రవి కూడా రాజేంద్రప్రసాద్ అకాల మరణం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ సంతాప కార్యక్రమంలో సీనియర్ గెజిటెడ్ అధికారి (ఎంపిఓ) శ్రీధర్ రాజు, జడ్పీ పర్యవేక్షకులు రాజేందర్, ఎస్సీ%-%ఎస్టీ సంఘం జిల్లా అధ్యక్షులు జనగాం బాబురావు, ఇరిగేషన్ పర్యవేక్షకులు రాజ్ కుమార్, మిషన్ భగీరథ ఉద్యోగులు రాజేశ్వర్, కిరణ్, కలాలి మొగిలి, జిల్లా పరిషత్ ఉద్యోగులు వి. నాయక్, ఇందిరా ప్రియదర్శిని, జయ, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



# కేయూ గ్రౌండ్స్‌లో లాన్ టెన్నిస్ పురుషులు-మహిళల విభాగాల్లో సెలక్షన్స్

**వరంగల్, డిసెంబర్ 18 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ యూనివర్సిటీ (కేయూ) గ్రౌండ్స్‌లో ఈ రోజు డిసెంబర్ 18న లాన్ టెన్నిస్ పురుషులు, మహిళల విభాగాల్లో సెలక్షన్స్ నిర్వహించినట్లు కేయూ స్పోర్ట్స్ బోర్డు సెక్రెటరీ ప్రొఫెసర్ వై. వెంకయ్య తెలిపారు. ఈ సెలక్షన్స్‌లో కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని ఖమ్మం, ఆదిలాబాద్, వరంగల్ జిల్లాలకు చెందిన కళాశాలల నుంచి 15 మంది మహిళా విద్యార్థులు, 20 మంది పురుష విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ఎంపికల్లో సెలెక్ట్ అయిన క్రీడాకారులు కర్ణాటక రాష్ట్రం బెంగుళూరులోని జైన్ యూనివర్సిటీలో నిర్వహించనున్న ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ లాన్ టెన్నిస్ పోటీల్లో పాల్గొంటారని ప్రొఫెసర్ వై. వెంకయ్య వెల్లడించారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
Jai Bheem సామాన్యుడి ఆయుధంగా

# ఖమ్మం జిల్లాలో ఏసీబీ వలలో రెవెన్యూ ఉద్యోగి

**ఖమ్మం జిల్లా, 18 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**



ఖమ్మం జిల్లాలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు నిర్వహించిన దాడుల్లో ఓ రెవెన్యూ ఉద్యోగి లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. కారేపల్లి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న దౌలూరి శుభ కామేశ్వరి దేవీ ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ జారీ చేయడానికి లంచం డిమాండ్ చేసినట్లు సమాచారం. సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న వ్యక్తిని నుంచి రూ.10,000 లంచం ఇవ్వాలని కోరినట్లు ఆరోపణలు ఉన్నాయి. లంచం డిమాండ్‌పై బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో, వారి సూచనల మేరకు ట్రాప్ నిర్వహించారు. ఈ క్రమంలో ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బృందం, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లంచం తీసుకుంటున్న సమయంలో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుంది. నిందితురాలిని అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు, ఆమె వద్ద నుంచి లంచం మొత్తం స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో లంచం డిమాండ్ చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని ఏసీబీ అధికారులు హెచ్చరించారు. లంచం అడిగిన సందర్భాల్లో ప్రజలు వెంటనే ఏసీబీని సంప్రదించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# హనుమకొండలో రెండు రోజుల విద్యా-వైజ్ఞానిక ప్రదర్శన

డీఈఓ గిరిరాజ్ గౌడ్





**హన్మకొండ, 18 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా స్థాయి విద్యా%-%వైజ్ఞానిక ప్రదర్శన నేటి నుంచి రెండు రోజులపాటు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి వి. గిరిరాజ్ గౌడ్ గురువారం తెలిపారు. హనుమకొండ నగరంలోని సెయింట్ పీటర్స్ ఎడ్యూ సెంటర్ ప్రాంగణంలో ఈ ప్రదర్శన కొనసాగుతుందని ఆయన వెల్లడించారు. విద్యార్థుల్లోని సృజనాత్మకత, ఆవిష్కరణ శక్తిని వెలికి తీసే లక్ష్యంతో ఈ విద్యా%-%వైజ్ఞానిక ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ ఏడాది ప్రదర్శనలో సైన్స్ అండ్ టెక్నాలజీ, పర్యావరణం, ఆరోగ్యం, వ్యవసాయం తదితర అభివృద్ధి అంశాలను ప్రధాన ఇతివృత్తాలుగా తీసుకున్నట్లు తెలిపారు. ప్రదర్శనలో పాల్గొనే విద్యార్థుల ప్రాజెక్టులను వాస్తవికత, శాస్త్రీయ విధానం, ప్రదర్శన నైపుణ్యాలు ఆధారంగా మూల్యాంకనం చేస్తామని పేర్కొన్నారు. ఇన్‌స్పైర్ కేటగిరీలో 70 ప్రాజెక్టులు, సాధారణ విద్యా%-%వైజ్ఞానిక ప్రదర్శన విభాగంలో 170 మంది విద్యార్థులు ఇప్పటికే నమోదు చేసుకున్నారని తెలిపారు. ఈ రెండు రోజుల పాటు ప్రదర్శనను నాలుగు సెషన్లుగా నిర్వహించనున్నట్లు, ఒక్కో సెషన్‌లో మూడేసి మండలాల విద్యార్థులు పాల్గొంటారని వివరించారు. ప్రదర్శనలో పాల్గొనదలచిన విద్యార్థులు తమ తమ పాఠశాలల ద్వారా నమోదు చేసుకొని, ప్రాజెక్టుల వివరాలను సంబంధిత ఎంఈవో కార్యాలయాల ద్వారా సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. నమోదు చేసిన విద్యార్థులు ప్రదర్శన రోజున ప్రాజెక్ట్‌తో పాటు గుర్తింపు పత్రాలు తీసుకురావాలని, నిర్ణయించిన సెషన్ సమయంలోనే ప్రాజెక్ట్‌ను ప్రదర్శించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. బాల మేధావులను ప్రోత్సహించే ఈ విద్యా-వైజ్ఞానిక ప్రదర్శనకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విద్యా-వైజ్ఞానిక ప్రదర్శన కో-కన్వీనర్ పి. శ్రీనివాస స్వామి, ఎంఈవోలు నెహ్రూ నాయక్, మనోజ్ కుమార్, సి.ఎం.ఓ బద్దం సుదర్శన్ రెడ్డి, సెయింట్ పీటర్స్ విద్యాసంస్థల అధినేత నరా నారాయణ రెడ్డి, ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు రామకృష్ణ, ప్రైవేట్ పాఠశాల యాజమాన్య సంఘం ప్రతినిధులు వెలగందుల ముక్తేశ్వర్, మాదాల సతీష్, శ్రీకాంత్ రెడ్డి, రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కేయూ గ్రౌండ్స్‌లో లాన్ టెన్నిస్ పురుషులు-మహిళల విభాగాల్లో సెలక్షన్స్

**వరంగల్, డిసెంబర్ 18 (జై భీమ్ న్యూస్)**



కాకతీయ యూనివర్సిటీ (కేయూ) గ్రౌండ్స్‌లో ఈ రోజు డిసెంబర్ 18న లాన్ టెన్నిస్ పురుషులు, మహిళల విభాగాల్లో సెలక్షన్స్ నిర్వహించినట్లు కేయూ స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ ప్రొఫెసర్ వై. వెంకయ్య తెలిపారు. ఈ సెలక్షన్స్‌లో కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని ఖమ్మం, ఆదిలాబాద్, వరంగల్ జిల్లాలకు చెందిన కళాశాలల నుంచి 15 మంది మహిళా విద్యార్థులు, 20 మంది పురుష విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ఎంపికల్లో సెలెక్ట్ అయిన క్రీడాకారులు కర్ణాటక రాష్ట్రం బెంగుళూరులోని జైన్ యూనివర్సిటీలో నిర్వహించనున్న ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ లాన్ టెన్నిస్ పోటీల్లో పాల్గొంటారని ప్రొఫెసర్ వై. వెంకయ్య వెల్లడించారు.

# నేషనల్ హెరాల్డ్ కేసుపై బీజేపీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ ఆందోళన

వరంగల్‌లో ఉద్రిక్తత

**వరంగల్, 18 డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**

నేషనల్ హెరాల్డ్ కేసులో భారతీయ జనతా పార్టీ ఉద్దేశపూర్వకంగా ఏఐసీసీ నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను చేర్చడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళన వరంగల్‌లో ఉద్రిక్తంగా మారింది. వరంగల్ జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయం ముందు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసనకు పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు హాజరయ్యారు. ఆందోళన నేపథ్యంలో బీజేపీ కార్యాలయానికి వెళ్లే మార్గం కార్యకర్తలతో నిండిపోవడంతో, అటుగా వచ్చిన బీజేపీ నాయకుడు రాణా ప్రతాప్ రెడ్డి వాహనాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు అడ్డుకున్నారు. ఈ క్రమంలో బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య తోపులాట చోటుచేసుకోగా, పోలీసులు జోక్యం చేసుకొని ఇరు వర్గాలను శాంతింపజేశారు. తరువాత ధర్నా స్థలానికి చేరుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్యలతో కలిసి కార్యకర్తలు బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ అయూబ్‌తో పాటు ఎమ్మెల్యేలు నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేసి గీసుకొండ పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి ముందు దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి గొంతుకగా పనిచేసిన నేషనల్ హెరాల్డ్ పత్రికను స్థాపించిన చరిత్రను వక్రీకరిస్తూ, సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై అక్రమ కేసులు పెట్టడం బీజేపీ ప్రభుత్వ రాజకీయ కక్ష సాధింపు చర్యగా విమర్శించారు. సుప్రీంకోర్టు ఈ కేసులో అక్రమంగా పేర్లు చేర్చినట్టు తప్పుపట్టినప్పటికీ, ఈడీ ద్వారా వేధింపులకు పాల్పడటం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, బీజేపీ ఇకనైనా ఇలాంటి తప్పుడు కేసులు పెట్టడం మానుకోవాలని హెచ్చరించారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, శాంతియుత నిరసనకు వచ్చిన కాంగ్రెస్ నాయకులపై కర్రలు, రాళ్లతో బీజేపీ కార్యకర్తలు సిద్ధంగా ఉండటం రౌడీయిజానికి నిదర్శనమన్నారు. ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య మాట్లాడుతూ, ఈడీని దుర్వినియోగం చేసి ఆనందపడటం ప్రధాని మోదీకి తగదని, రానున్న రోజుల్లో ఇందుకు మూల్యం చెల్లించక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ రమేష్, కొమరా రెడ్డి, బాబురావు, కార్పొరేటర్లు గుండేటి నరేందర్, బసవరాజు శ్రీమాన్, పీసీసీ కార్యదర్శి సౌజన్య, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నాగపురి నారగోని స్వప్న, కరాట ప్రభాకర్, జన్ను రవి, వరంగల్ డివిజన్ అధ్యక్షులు జన్ను వివేక్, కుసుమ సతీష్, సందీప్, కర్ణాకర్, బొబ్బిలి, సూచన రవీందర్, గోరంట్ల రాజు, మాజీ కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు, సర్పంచులు, సీనియర్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని నిరసనను విజయవంతం చేశారు.




# దీన్ దయాల్ నగర్‌కు పట్టాలు ఇవ్వాలని సీపీఎం డిమాండ్

సీపీఎం హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు మంద సంపత్

**హన్మకొండ, 18 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

హనుమకొండ నగరంలోని 31వ డివిజన్ దీన్ దయాల్ నగర్‌లో ఈరోజు సీపీఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి హనుమకొండ సౌత్ మండల నాయకులు దూడపాక రాజేందర్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన సీపీఎం హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు మంద సంపత్ మాట్లాడుతూ, గత 30 సంవత్సరాలుగా సర్వే నెంబర్ 977లోని 22 ఎకరాలు 20 గుంటల ప్రభుత్వ భూమిలో పేద ప్రజలు గుడిసెలు వేసుకొని, అనంతరం పక్కా గృహాలు నిర్మించుకొని నివసిస్తున్నారని తెలిపారు. దారిద్ర్య రేఖకు దిగువ ఉన్న ఈ ప్రజలు రోజువారి దినసరి కూలీలుగా, ఆటో కార్మికులుగా, నిర్మాణ రంగ కార్మికులుగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా వరద ముప్పుకు గురవుతున్న ఈ కాలనీలో ప్రజలు తమ సొంత ఖర్చులతో మరమ్మత్తులు చేసుకుంటూ ప్రమాదాలను ఎదుర్కొంటున్నారని, ప్రజల పోరాటాలు మరియు ప్రజాప్రతినిధుల సహకారంతో కాలనీ కొంతమేర అభివృద్ధి చెందిందని తెలిపారు. అభివృద్ధి చెందుతున్న నగరంలో ఈ ప్రాంతం ప్రస్తుతం విలువైన భూమిగా మారినప్పటికీ, అక్కడ నివసిస్తున్న పేద ప్రజలకు ఇప్పటికీ వ్యక్తిగత పట్టా సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం తీవ్ర అన్యాయమని మండిపడ్డారు.



ప్రజలు రేషన్ కార్డు, ఓటర్ ఐడీ, ఆధార్, కరెంట్ బిల్లులు, ఇంటి పన్నులు చెల్లిస్తూ ప్రభుత్వానికి అన్ని విధాలుగా గుర్తింపుగా ఉన్నప్పటికీ, 58, 59 జీవోలు, కోనేరు రంగారావు కమిటీ సిఫారసుల ప్రకారం అర్హులైనప్పటికీ, వ్యక్తిగత పట్టాలు ఇవ్వకపోవడం వల్ల అనేక రకాల ఆందోళనలకు గురవుతున్నారని తెలిపారు. పాలకవర్గాలు ప్రజల ఓటు హక్కును ఉపయోగించుకొని సంవత్సరాలుగా సమస్యను పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నాయని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం అసెంబ్లీలో చెరువు శిఖం కన్వర్షన్‌కు సంబంధించిన జీవో జారీ చేసి, దీన్ దయాల్ నగర్ ప్రజలకు వ్యక్తిగత పట్టా సర్టిఫికెట్లు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పట్టాలు మంజూరు అయ్యే వరకు సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి నేతగాని భారతి, పెంబర్తి ప్రవళిక, జన్ను నీలా, ఆలూరి సౌజన్య, శారద, స్వరూప, కవిత తదితరులు పాల్గొన్నారు.

# కొత్త సర్పంచులకు మొదలైన 'కోతుల' కష్టాలు !

**హైద్రాబాద్, 18 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

గ్రామ పంచాయితీ ఎన్నికల్లో ప్రజలు తమ సమస్యల పరిష్కారమే ప్రధాన అజెండాగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఒక్కో గ్రామంలో ఒక్కో సమస్య, ఒక్కో హామీతో సర్పంచులు విజయం సాధించారు. కొందరు పోటీ లేకుండా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు కూడా. అయితే, ఎన్నికల్లో గెలిచిన తర్వాత సాధారణంగా ప్రమాణస్వీకారం అనంతరం పనులు ప్రారంభిస్తారన్న భావనకు భిన్నంగా, కొంతమంది నూతన సర్పంచులు ప్రమాణస్వీకారానికి ముందే ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో నిమగ్నమవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఈ కోవలోనే కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం తాడికల్ గ్రామం ప్రత్యేకంగా నిలుస్తోంది. ఇటీవల జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికల్లో తాడికల్ గ్రామ సర్పంచిగా ఎన్నికైన దుర్గపు సుజాత ప్రజలకు ఇచ్చిన హామీలను మాటలకే పరిమితం చేయకుండా, కార్యరూపంలోకి తీసుకొస్తూ ముందడుగు వేశారు. తాడికల్ గ్రామంలో కొన్నేళ్లుగా కోతుల సమస్య తీవ్రంగా ఉంది. పంట పొలాల్లోకి చొరబడి పంటలను నాశనం చేయడం, ఇళ్లలోకి వచ్చి నిత్యవసరాలను ధ్వంసం చేయడం, పిల్లలు%-%వృద్ధులకు భయాందోళనలు కలిగించడం వంటి సమస్యలతో గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రచారం సమయంలో కోతుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతానని దుర్గపు సుజాత హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు, ఇంకా అధికారికంగా ప్రమాణస్వీకారం చేయకముందే కోతుల నియంత్రణ చర్యలను ప్రారంభించడం విశేషంగా మారింది. ఇందుకోసం ప్రత్యేకంగా బోన్లను తెప్పించి గ్రామంలో కోతుల పట్టివేత కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంబంధిత సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ కోతులను పట్టి అటవీ ప్రాంతాలకు తరలించే చర్యలు చేపట్టినట్లు సమాచారం. ప్రమాణస్వీకారానికి ముందే గ్రామ సమస్యలపై స్పందించి చర్యలు తీసుకోవడాన్ని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. "మాటలకే పరిమితం కాకుండా పని



చేసి చూపిస్తున్నారు" అంటూ నూతన సర్పంచి పై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఎన్నికల హామీల అమలులో ఇదే ఉత్సాహం కొనసాగితే గ్రామాభివృద్ధి వేగవంతం అవుతుందని, ఇతర సమస్యల పరిష్కారంలోనూ ఇదే తీరున ముందుకు రావాలని గ్రామ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. నూతన సర్పంచుల బాధ్యతలు అధికారికంగా ప్రారంభం కాకముందే ప్రజల సమస్యలపై దృష్టి పెట్టడం ప్రజాస్వామ్య వ్యవస్థలో మంచి పరిణామంగా భావించవచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# తెలంగాణలో ఫుడ్ పాయిజన్‌తో మరో గురుకుల విద్యార్థిని మృతి

హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సాయి లిఖిత మృతి

**హైద్రాబాద్, డిసెంబర్ 18 (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్రంలో గురుకుల పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలు మరోసారి కలకలం రేపుతున్నాయి. నిజామాబాద్ జిల్లా ముప్కాల్ మండల కేంద్రానికి చెందిన 8వ తరగతి విద్యార్థిని సాయి లిఖిత (14) ఫుడ్ పాయిజన్ ప్రభావంతో మృతి చెందడం తీవ్ర విషాదాన్ని కలిగించింది. పోచంపాడ్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఈ నెల 5న విద్యార్థులు భోజనం చేసిన అనంతరం సాయి లిఖిత తీవ్ర అస్వస్థతకు గురైంది. ఇప్పటికే బాలికకు జాండిస్ సమస్య ఉండటంతో, ఫుడ్ పాయిజన్ తీవ్రత మరింత పెరిగి ఆమె పరిస్థితి విషమంగా మారినట్లు వైద్యులు తెలిపారు. తక్షణమే ఆమెను హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినప్పటికీ, ఆరోగ్యం మెరుగుపడక చివరకు చికిత్స పొందుతూ మృతి చెందింది. సాయి లిఖిత తల్లిదండ్రులు లింగం, లక్ష్మీ ముప్కాల్ మండల కేంద్రంలో రోజువారి కూలీ పనులు చేస్తూ పొట్టకూటి కోసం జీవనం సాగిస్తున్నారు. తమ కుమార్తె మృతి కుటుంబాన్ని శోకసంద్రంలో ముంచేసింది. ఈ ఘటనపై విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, గురుకుల పాఠశాలల్లో భోజన నాణ్యతపై తక్షణమే సమగ్ర విచారణ జరిపించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



# నియోజకవర్గ అభివృద్ధే ప్రధాన లక్ష్యం

**రాష్ట్ర దేవాదాయ-అటవీ-పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ**

**38, 39 డివిజన్లలో రూ.2.68 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

**వరంగల్, 18 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

నియోజకవర్గ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా పని చేస్తున్నామని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ తెలిపారు. గురువారం వరంగల్ (తూర్పు) నియోజకవర్గ పరిధిలోని 38, 39 డివిజన్లలో రూ.2 కోట్ల 68 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 38వ డివిజన్‌లో సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయడంతో పాటు కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించామని తెలిపారు. అలాగే ఖిలా వరంగల్ ఈద్గా అభివృద్ధికి రూ.కోటి మంజూరు చేసి మరమ్మత్తులు చేపట్టి సౌకర్యవంతమైన రూపం తీసుకువస్తామని, ఈ అంశాన్ని తాను గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే ప్రతిపాదించానని గుర్తు చేశారు. ఈద్గా ప్రాంతంలో నీరు నిలిచే సమస్యను దృష్టిలో ఉంచుకుని మొత్తం ఫ్లోరింగ్ పనులు చేపడతామని తెలిపారు. 37వ డివిజన్ ఎం.ఎం.నగర్‌లో లబ్ధిదారునికి మంజూరైన ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవంలో పాల్గొని, ఆ ఇంటి నిర్మాణాన్ని ప్రశంసించారు. ఇందిరమ్మ ఇళ్లు సాధారణ గృహాల మాదిరిగా చక్కగా, సౌకర్యవంతంగా నిర్మించబడుతున్నాయని తెలిపారు. ఒకసారి ఇల్లు కడితే దీర్ఘకాలం ఉపయోగపడేలా విశాలంగా, నాణ్యంగా నిర్మించుకోవాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో భాగంగా అర్హులైన వారికి ఇళ్ల మంజూరుకు ప్రాధాన్యం ఇస్తున్నారని పేర్కొన్నారు. వరంగల్ (తూర్పు) నియోజకవర్గానికి కేటాయించిన 3,500 ఇందిరమ్మ ఇళ్లలో ఇప్పటికే అనేకమందికి మంజూరు జరిగిందని తెలిపారు. ఎల్%-%1 జాబితాలో ఉన్నవారికి ప్రాధాన్యతగా ఇళ్లు మంజూరు చేస్తామని, ఎల్%-%2లో ఉన్న స్థలం లేని నిరుపేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు కేటాయించి అవసరమైన మరమ్మత్తులు చేపడతామని వివరించారు. ప్రజల నుండి వచ్చే ప్రతి ఫిర్యాదును మేయర్, కలెక్టర్, కమిషనర్‌లతో పాటు సంబంధిత కార్పొరేటర్లతో చర్చించి పరిష్కరిస్తున్నామని, ఇప్పటికే కోట్లాది రూపాయల నిధులను వివిధ అభివృద్ధి పనులకు మంజూరు చేశామని తెలిపారు. ఈ అభివృద్ధి ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, త్వరలో మరిన్ని శంకుస్థాపనలు చేపడతామని చెప్పారు. ఎయిర్‌పోర్టు





సమస్య దాదాపు పరిష్కారమైందని, జనవరి మొదటి లేదా రెండో వారంలో ముఖ్యమంత్రి వరంగల్‌కు వచ్చి పలు ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నారని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. సమీకృత కలెక్టర్ కార్యాలయ భవనం నిర్మాణం పూర్తైందని, నగరంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను గుర్తించి ముఖ్యమంత్రిని ఆహ్వానించి కార్యక్రమాలు ప్రారంభిస్తామని తెలిపారు. అంతకు ముందు మధ్యకోట యాదవవాడలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కొనసాగుతున్న వాసరం హరిత ఆహ్వానం మేరకు ఆ ఇంటిని పరిశీలించి, నిర్మాణ తీరును ప్రశంసించి లబ్ధిదారునికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, డీఆర్‌ఓ విజయలక్ష్మి, కార్పొరేటర్లు బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్, భోగి సువర్ణ సురేష్, బస్వరాజు కుమారస్వామి, కావేటి కవిత, ఎస్ఈ సత్యనారాయణ, ఏసీపీ శుభమ్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

**టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి**




**మహబూబాబాద్, డిసెంబర్ 18 (జై భీమ్ న్యూస్)**

సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు నిర్వహిస్తూ రాజకీయ ఉద్రిక్తతలు సృష్టించే ప్రయత్నాలు చట్ట విరుద్ధమని, ఇటువంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు మాజీ డీసీసీ అధ్యక్షులు జిన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి నివాస గేటుకు బీజేపీ జెండాలను కట్టడం, తద్వారా రాజకీయంగా ఉద్రిక్తతలకు దారితీసేలా వ్యాఖ్యలు ప్రచారం చేసిన ఘటన పోలీసుల దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు. ఇలాంటి చర్యలు ప్రజల్లో అశాంతి, ఉద్రిక్తతలు సృష్టించే ప్రమాదం ఉన్నాయని పేర్కొంటూ, "ఎవరి ప్రయత్నాలైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే, వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవు" అని టౌన్ ఇన్స్పెక్టర్ స్పష్టం చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. ఘటనకు సంబంధించిన అన్ని కోణాలను పరిశీలిస్తూ, బాధ్యులను గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. అలాగే ప్రజలు ఎవరూ తప్పుడు ప్రచారాలను నమ్మకుండా, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని గట్ల మహేందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# లోక్ అదాలత్ ద్వారా వివాదాల పరిష్కారం

**సీపీ అంబర్ కిషోర్ ఝా**

**రామగుండం, డిసెంబర్ 18 (జై భీమ్ న్యూస్)**



ఈ నెల 21వ తేదీ ఆదివారం నిర్వహించనున్న జాతీయ మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పిలుపునిచ్చారు. లోక్ అదాలత్ ద్వారా వివాదాలు శాంతియుతంగా, రాజీ మార్గంలో పరిష్కారమవుతాయని ఆయన తెలిపారు. క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన, కుటుంబ మరియు వైవాహిక వివాదాలు, బ్యాంకు బకాయిల వసూలు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ వంటి కేసులను లోక్ అదాలత్‌లో ఇరువర్గాలు చర్చించుకుని రాజీ చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, "రాజీయే రాజమార్గం. చిన్న చిన్న తగాదాల కోసం కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం, డబ్బు వృథా చేసుకోవద్దు. న్యాయశాఖ కల్పించిన ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలి" అని సూచించారు. పెద్దపల్లి, మంచిర్యాల జోన్ల పరిధిలోని పోలీస్ అధికారులు రాజీ పడదగిన కేసులను గుర్తించి, ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించి రాజీ సాధించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తమ కేసుల్లో రాజీ కోరుకునే వారు సంబంధిత పోలీస్ అధికారులను సంప్రదించాలని సీపీ తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా వివాదాలు త్వరితగతిన పరిష్కారమై బాధితులకు సత్వర న్యాయం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు.

# కాకతీయ యూనివర్సిటీ అంతర్ కళాశాలల క్రీడా పోటీలకు ముస్తాబైన కేయూ గ్రౌండ్స్



**హన్మకొండ, 18 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ యూనివర్సిటీ (కేయూ) ఆధ్వర్యంలో నిర్వహించనున్న అంతర్ కళాశాలల అథ్లెటిక్స్ మీట్‌కు కేయూ క్యాంపస్‌లోని క్రీడా మైదానాలు సర్వాంగ సన్నద్ధమయ్యాయి. ఈ పోటీలు డిసెంబర్ 19వ తేదీ నుండి కాకతీయ యూనివర్సిటీ క్యాంపస్‌లో ప్రారంభం కానున్నాయని, ఉదయం 9.00 గంటలకు కేయూ ఉపకులపతి ప్రొఫెసర్ కె. ప్రతాప్ రెడ్డి అథ్లెటిక్స్ మీట్‌ను అధికారికంగా ప్రారంభిస్తారని కేయూ స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ ప్రొఫెసర్ వై. వెంకయ్య తెలిపారు. ఈ పోటీలలో కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని ఖమ్మం, ఆదిలాబాద్, వరంగల్ ఉమ్మడి జిల్లాలకు చెందిన డిగ్రీ, పీజీ కళాశాలల నుండి సుమారు 300 మంది పురుషులు, మహిళా క్రీడాకారులు పాల్గొననున్నారని పేర్కొన్నారు. పోటీలలో భాగంగా షార్ట్ రన్స్, మిడిల్ రన్స్, లాంగ్ రన్స్, 4%ఇ%100 మీటర్లు, 4%ఇ%400 మీటర్ల రిలే పరుగు పందాలు, జంప్స్ విభాగంలో %-% లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్, హై జంప్, థ్రోస్ విభాగంలో %-% షాట్‌పుట్, డిస్కస్ త్రో, జావెలిన్ త్రో, హ్యామర్ త్రో పురుషులు మరియు మహిళల విభాగాల్లో నిర్వహించనున్నట్లు ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. ఎస్. కుమారస్వామి తెలిపారు. డిసెంబర్ 20వ తేదీన జరగనున్న క్రీడల ముగింపు కార్యక్రమంలో కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామ్ చంద్రం, కేయూ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టీ. మనోహర్ ముఖ్య అతిథులుగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేస్తారని ప్రొఫెసర్ వై. వెంకయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

# కాకతీయ ప్రభుత్వ కళాశాలలో రోడ్డు భద్రతా కార్యక్రమం

**పోస్టర్ ప్రదర్శన, రోడ్డు భద్రతా ఎక్స్‌పోతో అవగాహన**



**హన్మకొండ, 18 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ ప్రభుత్వ కళాశాల (స్వయంప్రతిపత్తి), హనుమకొండలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో అవగాహన కీలకమని తెలియజేస్తూ రోడ్డు భద్రతా కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతా చర్యలపై పోస్టర్ ప్రదర్శనతో పాటు రోడ్డు భద్రతా ఎక్స్‌పోను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, తాము రూపొందించిన పోస్టర్లు, నమూనాల ద్వారా రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేలా వివరణలు అందించారు. ట్రాఫిక్ నియమాలు పాటించడం, హెల్మెట్ వినియోగం, సీట్‌బెల్ట్ ప్రాధాన్యత, నిర్లక్ష్య డ్రైవింగ్ వల్ల జరిగే ప్రమాదాలపై విద్యార్థులు అవగాహన కల్పించారు. విద్యార్థులలో కనిపించిన బాధ్యతాయుతమైన దృక్పథం, సామాజిక స్పృహను పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమాన్ని ఆంగ్ల విభాగం, ఎన్.ఎస్.ఎస్ యూనిట్లు, ఎన్.సీ.సీ, రోటరరీ క్లబ్‌లు సంయుక్తంగా నిర్వహించాయి. కళాశాల స్థాయిలో విభాగాల మధ్య సమన్వయంతో సామాజిక బాధ్యత కార్యక్రమాలను చేపట్టడం ప్రశంసనీయమని అధ్యాపకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థుల సృజనాత్మకతను, నిబద్ధతను అభినందించారు. రోడ్డు భద్రతపై అవగాహన ప్రతి ఒక్కరిలో అవసరమని, యువత బాధ్యతగా వ్యవహరించినప్పుడే ప్రమాదాలను తగ్గించగలమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమం విజయవంతానికి సహకరించిన అందరూ అధ్యాపకులకు కళాశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది. విద్యార్థులను నిరంతరం ప్రోత్సహిస్తూ మార్గదర్శకత్వం అందించిన ప్రిన్సిపాల్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి డా. బి. శ్రీనివాస్, రోడ్డు భద్రతా కార్యక్రమ కన్వీనర్ నేతృత్వం వహించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం - సీఎం రేవంత్ రెడ్డి

**ప్రభుత్వంపై ప్రజలు సంపూర్ణ విశ్వాసం ప్రకటించారు**

**హైదరాబాద్, 18 డిసెంబర్ (జై భీమ్ న్యూస్)**



తెలంగాణ రాష్ట్రంలో మూడు విడతలుగా నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించిన అధికార యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ ఎన్నికల్లో అద్భుత విజయాన్ని సాధించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, గెలుపొందిన కాంగ్రెస్ సర్పంచ్‌లకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. శనివారం నిర్వహించిన ప్రెస్ మీట్‌లో సీఎం మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయం ప్రభుత్వంపై ప్రజలు ప్రకటించిన సంపూర్ణ విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. మూడు విడతలుగా జరిగిన ఈ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పాలనకు మద్దతుగా తీర్పు ఇచ్చారని అన్నారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష బీఆరెస్ పార్టీపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. కేటీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత జరిగిన ఏ ఎన్నికల్లోనూ బీఆరెస్ గెలుపు సాధించలేదని విమర్శించారు. బీఆరెస్‌లో అంతర్గత విభేదాలు తీవ్రంగా ఉన్నాయని, కేటీఆర్‌ను తప్పించాలని హరీశ్ రావు వర్గం సోషల్ మీడియాలో ప్రచారం మొదలు పెట్టిందని ఆరోపించారు. ఈ అంశం బహిరంగంగా చర్చకు రాకుండా ఉండేందుకే కేటీఆర్ జిల్లాల పర్యటనలను ప్రారంభించారని సీఎం వ్యాఖ్యానించారు. రాష్ట్ర రాజకీయాల్లో ప్రజలు స్పష్టమైన మార్పు కోరుకుంటున్నారని, ఆ మార్పుకు స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలే సాక్ష్యమని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# మడిపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్‌గా ఆంగోత్ అనూష వినోద్ లోక్ నాయక్ ఎన్నిక

**వరంగల్ జిల్లా, నెక్కొండ, 18 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**



నెక్కొండ మండలంలోని మడిపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్‌గా ఆంగోత్ అనూష వినోద్ లోక్ నాయక్ ఎన్నికయ్యారు. నిట్ లో పరిశోధన చేస్తున్న ఉన్నత విద్యావంతుడిగా, యువజన కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా గుర్తింపు పొందిన ఆయన, ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుకగా నిలిచారని పలువురు ప్రశంసిస్తున్నారు. సర్పంచ్‌గా ఎన్నికైన సందర్భంగా ఆయనకు వివిధ వర్గాల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సందర్భంగా టిటిఎస్ఎఫ్ అధ్యక్షులు, కాకతీయ యూనివర్సిటీకి చెందిన వెంకట్ నాయక్ (పీహెచ్‌డీ) హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల విశ్వాసంతో వచ్చిన ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించి, మడిపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించాలని ఆయన ఆకాంక్షించారు. యువ నాయకుడిగా, విద్యావంతుడిగా గ్రామాభివృద్ధికి వినూత్న ఆలోచనలతో ముందుకు సాగుతారని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# హసన్‌పర్తి మండల నూతన తహశీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన డీలర్ల ప్రతినిధులు

**హసన్‌పర్తి, డిసెంబర్ 18 (జై భీమ్ న్యూస్)**



హసన్‌పర్తి మండలానికి నూతనంగా నియమితులైన తహశీల్దార్ శ్రీ కిరణ్ కుమార్ ని గురువారం సాయంత్రం మండల అధ్యక్షులు చిలగాని మోహన్ ఆధ్వర్యంలో డీలర్ల ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తహశీల్దార్‌కు పూల మొక్కను, స్వీట్లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండలంలోని డీలర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చ జరిపి, వాటి పరిష్కారానికి సహకరించాలని కోరారు. తహశీల్దార్ స్పందిస్తూ, సమస్యలను పరిశీలించి న్యాయమైన పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కె. రాజ సాంబయ్య, కోశాధికారి మేకల తిరుపతి, వెలిగటి రామ్ రెడ్డి, బోడ బాబు, పప్పుల అశోక్, రేమిడి రాజి రెడ్డి, సీహెచ్ శ్రీనివాస్ తదితర డీలర్ మిత్రులు పాల్గొన్నారు.

సమస్యలపై సమరంలో
జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem
సామాన్యుడి ఆయుధంగా

# చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్‌పీవీపై శిక్షణ కార్యక్రమం



**చెన్నారావుపేట, 18 డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**

మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ సరోజ అధ్యక్షతన వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది మరియు ఐసిడిఎస్ సిబ్బందికి హెచ్‌పీవీ వ్యాక్సిన్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా డాక్టర్ సరోజ మాట్లాడుతూ, 14 సంవత్సరాలు పూర్తి చేసి 15 సంవత్సరాలు లోపు ఉన్న ఆడపిల్లలకు త్వరలో హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఇవ్వనున్నట్లు తెలిపారు. అర్హులైన బాలికల వివరాలను సేకరించి వారికి మరియు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. హెచ్‌పీవీ వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల గర్భముఖద్వార క్యాన్సర్‌ను నివారించవచ్చని ఆమె వివరించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు ఈ నెల 18 నుంచి 31 వరకు ఇంటింటి సర్వే ద్వారా కుష్టు వ్యాధిపై అవగాహనతో పాటు నిర్ధారణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా తమ శరీరంపై ఎలాంటి మచ్చలు ఉన్నా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందికి చూపించి పరీక్షలు చేయించుకోవాలని, కుష్టు వ్యాధి నిర్ధారణ అయితే తగిన చికిత్సలు తీసుకుని సాధారణ జీవితం గడపవచ్చని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ డెమో ఈదురు అనిల్ కుమార్ మాట్లాడుతూ, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తే మాతా%-%శిశు ఆరోగ్య కార్యక్రమాలు సమర్థవంతంగా అమలవుతాయని తెలిపారు. గర్భిణీ స్త్రీల పేర్ల నమోదు, వారికి అందించవలసిన సేవలు, వ్యాక్సిన్లు, సాధారణ ప్రసవాలపై అవగాహన, ముర్రుపాల ప్రాముఖ్యత, వ్యాధి నిరోధక టీకాలు, పౌష్టికాహారం మరియు సమతుల్య ఆహారంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. మాతా%-%శిశు మరణాలు లేని జిల్లాగా తయారుచేయడానికి అందరూ కలిసి పనిచేయాలని కోరారు. వసంత ఆరోగ్య విద్యా బోధకురాలు మాట్లాడుతూ, పుట్టిన శిశువు నుండి 16 సంవత్సరాల వయసు వరకు తీసుకోవలసిన వ్యాధి నిరోధక టీకాలపై సిబ్బందికి శిక్షణ, అవగాహన కల్పించారు. నిర్దేశించిన టీకాల పట్టిక ప్రకారం ప్రతి బిడ్డకు, ప్రతి గర్భిణీ స్త్రీకి టీకాలు అందేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి భద్రయ్య, సూపర్వైజర్ స్టాఫ్, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తొలి దశలోనే కుష్టు వ్యాధి గుర్తిస్తే అంగవైకల్యం నివారణ సాధ్యం





### అడిషనల్ డీఎంహెచ్ఓ డా. మదన్‌మోహన్‌రావు

**హన్మకొండ, 18 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

తొలి దశలోనే కుష్టు వ్యాధిని గుర్తించి ఎండీటీ చికిత్స అందించడం ద్వారా అంగవైకల్యానికి గురికాకుండా కాపాడవచ్చని హనుమకొండ అడిషనల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి. మదన్‌మోహన్‌రావు పేర్కొన్నారు. జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా దర్గా బస్తీ దవాఖానలో గురువారం నుండి ప్రారంభమైన కుష్టు వ్యాధి కేసుల గుర్తింపు (ఎల్‌సీడీసీ) సర్వే కార్యక్రమాన్ని డబ్ల్యూహెచ్ఓ కన్సల్టెంట్, రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ శిరీషతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బస్తీ దవాఖాన నుండి దర్గా జంక్షన్ వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీని వారు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం దర్గా బస్తీ దవాఖానలో నిర్వహించిన సమావేశంలో డాక్టర్ మదన్‌మోహన్‌రావు మాట్లాడుతూ, ఈ రోజు నుండి ఈ నెల 31వ తేదీ వరకు నిర్వహించే ఎల్‌సీడీసీ సర్వేలో భాగంగా ఇంటింటి సర్వే నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు కొత్త కేసులను గుర్తించేందుకు వైద్య సిబ్బంది కృషి చేయాలని సూచించారు. జిల్లాలో కుష్టు వ్యాధి ప్రివలెన్స్ రేటు తక్కువగా ఉన్నప్పటికీ అప్రమత్తత అవసరమని అన్నారు. గత సంవత్సరం నిర్వహించిన ఎల్‌సీడీసీ సర్వేలో 1,502 మంది అనుమానితులను పరీక్షించి 22 కొత్త కేసులను గుర్తించి చికిత్స అందించామని, రెగ్యులర్ స్క్రీనింగ్‌లో మరో 20 కేసులకు చికిత్స అందించామని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో కుష్టు వ్యాధి ప్రివలెన్స్ రేటు ప్రతి 10,000 జనాభాకు 0.39గా ఉందని వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ శిరీష మాట్లాడుతూ, గృహ సందర్శన సమయంలో ప్రజలతో ఎలా మాట్లాడాలో వైద్య సిబ్బంది తెలుసుకోవాలని సూచించారు. ముఖ్యంగా స్పర్శ లేని తెల్లని పాలిపోయిన మచ్చలు, అరికాళ్లు%-%అరచేతుల్లో తిమ్మిర్లు, కనురెప్పలు పూర్తిగా మూతపడకపోవడం, చేతులతో పట్టుకోవడంలో ఇబ్బందులు, చెప్పులు జారిపోవడం, ముఖంపై నూనె రాసినట్లు మెరుపు కనిపించడం వంటి లక్షణాలను గమనించాలని తెలిపారు. గృహ సర్వే సమయంలో ప్రజలు వైద్య సిబ్బందికి పూర్తి సహకారం అందించి, పరీక్షలు చేయించుకొని అందించే సలహాలను పాటించాలని హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి ఎస్. శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ హిమబిందు, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రదీప్ రెడ్డి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ రుబీన, వైద్యాధికారులు డాక్టర్ సృజన, డాక్టర్ వివేక్ వర్ధన్, జిల్లా మాస్ మీడియా అధికారి అశోక్ రెడ్డి, డీపీఎంఓలు సతీష్ రెడ్డి, రవీందర్, సీహెచ్ఓ మాధవరెడ్డి, హెచ్ఈఓ రాజేశ్వర రెడ్డి, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల విషయంలో రాజీలేదు

### పోలీసింగ్ అంటే భయం ఉండాల్సిందే
### క్రైమ్ రేట్ ఎక్కువగా ఉన్న జిల్లాలను సమీక్షించాలి
### రెండోరోజు కలెక్టర్ల సదస్సులోశాంతిభద్రతలపై చంద్రబాబు

**అమరావతి,డిసెంబర్18(జై భీమ్ న్యూస్):**

రాష్ట్రంలో శాంతిభద్రతలే ప్రభుత్వానికి ముఖ్యమని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఇందుకోసం అధికారులు కఠినంగా ఉండాల్సిందేనని అన్నారు. పోలీసింగ్ అంటే భయం ఉండాలని స్పష్టం చేశారు. గురువారం జిల్లా కలెక్టర్ల సదస్సులో రెండోరోజు శాంతిభద్రతలపై జిల్లా ఎస్పీలు, కలెక్టర్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. కొన్ని జిల్లాల్లో క్రైమ్ రేటు ఎక్కువగా ఉందని.. మరికొన్ని చోట్ల తక్కువగా ఉందన్నారు. కడప, అల్లూరి, ఏలూరు జిల్లాల్లో ప్రాపర్టీ సంబంధిత కేసులు ఎక్కువగా ఉండటానికి కారణం

ఏమిటో విశ్లేషించాలని ఉన్నతాధికారులకు ఆయన సూచించారు. రాష్ట్రంలో 5.5 శాతం మేర నేరాల రేటు తగ్గిందని.. కానీ జిల్లాల మధ్య వ్యత్యాసం చాలా ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. అన్నమయ్య, కోనసీమ, నెల్లూరు, గుంటూరు, తిరుపతి జిల్లాల్లో ఎందుకు నేరాలు అధికమయ్యాయో విశ్లేషించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో గతంతో పోలిస్తే 5.5 శాతం మేర నేరాల రేటు తగ్గిందని వెల్లడించిన డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. అలాగే మహిళలపై నేరాలు గణనీయంగా తగ్గాయన్నారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో శాంతి భద్రతలపై డీజీపీ హరీష్ కుమార్ గుప్తా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. 16 జిల్లాల్లో నేరాలు బాగా తగ్గాయని.. మిగతా జిల్లాల్లో వేర్వేరు కారణాల వల్ల క్రైమ్ ట్రెండ్ పెరుగుతోందని వివరించారు.అన్నమయ్య లాంటి జిల్లాలో మైగ్రేషన్ లేబర్ కారణంగా నేరాలు జరుగుతున్నాయని ఆయన సోదాహరణగా వివరించారు. కిడ్నాపింగ్ లాంటి కేసులు తగ్గుముఖం పట్టాయని పేర్కొన్నారు. 56 శాతం మేర డిటెక్షన్ రేట్, 55 శాతం మేర రికవరీ రేటు ఉందన్నారు. ఎన్టీఆర్, పశ్చిమగోదావరి జిల్లాల సహా ఐదు జిల్లాల్లో సీసీటీవీల అనుసంధానంతో నేరాలు క్రమంగా తగ్గుముఖం పట్టాయని చెప్పారు. డీహెచ్ఎంఎస్.. ఆధునిక సాంకేతికత ద్వారా సీసీ కెమెరాల హెల్త్‌ను నమోదు చేస్తున్నామన్న ఈ సమావేశంలో విజయవాడ నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర బాబు వివరించారు. నగరంలో నిఘా కోసం 10 వేల సీసీ కెమెరాల డ్యాష్ బోర్డును కమ్యూనిటీ సహకారంతో రూపొందించామన్నారు. ఫేస్ రికగ్నిషన్ కెమెరాల ద్వారా నిందితుల్ని పట్టుకునే ప్రయత్నం చేస్తున్నామని సీపీ రాజశేఖర్ బాబు వెల్లడించారు.

# సిఎం రరేవంత్ రెడ్డి నిర్వాకం

### రెండుసార్లు రైతుభరోసాకు ఎగనామం
### మాజీ మంత్రి హరీష్‌రావు విమర్శలు

మెదక్,డిసెంబర్18(జై భీమ్ న్యూస్): రేవంత్ రెడ్డి వచ్చాక రెండు సార్లు రైతు భరోసా ఎగ్గొట్టారని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. వ్యవసాయానికి కరెంట్, నీళ్లు అవసరం అయితే కాంగ్రెస్ మాత్రం యాప్ లు, మ్యాప్ లు కావాలి అంటుందన్నారు. తాజాగా మెదక్‌లో ఆయన మాట్లాడారు. రేవంత్ రెడ్డి వచ్చాక బస్ ఛార్జీలు రెండేళ్లలో రెండింతలు పెరిగాయి.. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు రైతు వ్యతిరేక ప్రభుత్వాలని ఆరోపించారు. రైతులకు యూరియా సరిపడ రెండు ప్రభుత్వాలు ఇవ్వట్లేదు.. కాంగ్రెస్ చేసే తుగ్లక్ పనులతో కౌలు రైతులు, రైతుల మధ్య పంచాయితీ జరుగుతుందని విమర్శించారు. ఎరువుల కోసం యాప్ తెచ్చి రైతులను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుంది.. సింగూరు ప్రాజెక్టుపై ఆధారపడ్డ రైతులకు క్లారిటీ ఇవ్వాలన్నారు. ఒక వేళ నీళ్లు ఇవ్వకుంటే ప్రకటన విడుదల చేసి నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో రైతులకు అడుగడుగునా కష్టాలే.. ఈ రోజు వరకు కూడా 40 శాతం రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు అంశాల్లో ఫెయిల్ అయ్యిందని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. ‘యాసంగి 1200 కోట్ల బోనస్, వర్షాకాలం రూ. 600 కోట్ల బోనస్ నగదు ఇప్పటి వరకు ఇవ్వలేదు.. రైతు భరోసా ఇప్పటివరకు ఇవ్వలేదు.. మెదక్ రైతులు అగమ్యగోచరంగా ఉన్నారు.. ఘనపురం అనకట్ట నుంచి యాసంగి పంటకు నీళ్లు ఇస్తారా లేదా క్లారిటీ లేదు.. సింగూరు ప్రాజెక్టు మరమ్మతుల పేరిట నీళ్లు ఖాళీ చేస్తున్నారు.. గత వేసవిలో ప్రాజెక్టు మరమ్మతులు చేసే అవకాశం ఉన్నా చేయలేదు.. ప్రభుత్వం నుంచి స్పష్టత కోసం రైతులు ఎదురు చూస్తున్నారు.. సింగూరు ప్రాజెక్టు ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాలో వ్యవసాయానికి జీవనాధారం.. పదేళ్ల ఃఖా పాలనలో బోరు బండ్లు లేవు.. ఇప్పుడు మళ్ళీ బోరు బండ్లు వచ్చాయి..‘ అని వ్యాఖ్యానించారు.

# ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉద్యోగుల సమస్యలపై ఆరోగ్య మంత్రి హామీ



**హైద్రాబాద్, 18 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉద్యోగులు ఎన్నాళ్లుగా ఎదురుచూస్తున్న సమస్యల పరిష్కార దిశగా కీలక ముందడుగు పడింది. ఆచార్యులు జి. మల్లేశం ఆధ్వర్యంలో మూడు ఉద్యోగ సంఘాల నాయకులు తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సి. దామోదర్ రాజానర్సింహను ఈ రోజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉద్యోగులకు హెల్త్ కార్డుల మంజూరు, అలాగే దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్) సమస్యను మంత్రివర్యుల దృష్టికి తీసుకెళ్లారు. ఉద్యోగుల ఆరోగ్య భద్రత, సామాజిక భద్రతకు సంబంధించిన అంశాలను వివరించారు. ఈ విషయాలపై స్పందించిన మంత్రి దామోదర్ రాజానర్సింహ, ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉద్యోగులకు తప్పనిసరిగా హెల్త్ కార్డులు మంజూరు చేస్తామని, విశ్వవిద్యాలయానికి అంబులెన్స్ అందిస్తామని తెలిపారు. అలాగే ఉద్యోగుల సీపీఎస్ సమస్యపై ఆర్థిక శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాతో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశం విజయవంతం కావడంలో ముఖ్యపాత్ర పోషించిన ఆచార్యులు జి. మల్లేశం, సి. హెచ్. శ్రీనివాస్, సరస్వతమ్మ, చలామల వెంకటేశ్వర్లులకు ఉద్యోగ సంఘాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జీఓ స్టాఫ్ అసోసియేషన్, టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్, ఎంప్లాయిస్ యూనియన్లకు చెందిన అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పాల్గొని, ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఎరువుల బుకింగ్ మొబైల్ యాప్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

**ములుగు, డిసెంబర్ 18 (జై భీమ్ న్యూస్)**




రైతులకు సకాలంలో ఎరువులు అందించేందుకు ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన ఎరువుల బుకింగ్ మొబైల్ యాప్‌ను రైతులు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. ఈ యాప్ ద్వారా పట్టాదారులు, ఆర్.ఓ.ఎఫ్.ఆర్ పట్టాదారులు, కౌలు రైతులు, పట్టా లేని రైతులు కూడా ఎరువులు బుక్ చేసుకోవచ్చని ఆయన వివరించారు. రైతులు తమ పట్టా పాస్‌బుక్ నెంబర్ లేదా సాగు భూమి వివరాలు, ఆధార్ కార్డు ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. యాప్‌లో బుకింగ్ చేసిన అనంతరం ఆర్డర్ కన్ఫర్మేషన్ వచ్చిన వెంటనే సమీప ఫెర్టిలైజర్ దుకాణం కేటాయించబడుతుందని, రైతులు మరుసటి రోజే యూరియా ఎరువులు తీసుకోవచ్చని కలెక్టర్ వెల్లడించారు. సాగు చేసే భూమి విస్తీర్ణం ఆధారంగా ఎరువుల పంపిణీ జరుగుతుందని పేర్కొంటూ, ఒక ఎకరం రైతులు ఒక విడతలో, ఒకటి నుంచి ఐదు ఎకరాల రైతులు రెండు విడతల్లో, ఐదు నుంచి 20 ఎకరాల రైతులు నాలుగు విడతల్లో ఎరువులు పొందవచ్చని తెలిపారు. ప్రతి విడత మధ్య 15 రోజుల వ్యవధి తప్పనిసరి అని స్పష్టం చేశారు. ఈ యాప్‌పై మండల వ్యవసాయ అధికారులు, సహకార సంఘాలు, ఫెర్టిలైజర్ షాప్ నిర్వాహకులకు శిక్షణ, అవగాహన కల్పించామని తెలిపారు. ఇతర వివరాల కోసం రైతులు సమీప మండల వ్యవసాయ కార్యాలయాలను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.

# కుష్టి వ్యాధి నిర్మూలనకు ఇంటింటి సర్వే

### డీఎంహెచ్‌వో డా. బి. సాంబశివరావు

**వరంగల్, 18 డిసెంబర్ 2025( జై భీమ్ న్యూస్)**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పైడిపల్లి పరిధిలో గురువారం జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి, వరంగల్ డాక్టర్ బి. సాంబశివరావు కుష్టి వ్యాధిపై అవగాహన, నిర్ధారణ కొరకు నిర్వహించే ఇంటింటి సర్వే (ఎల్సిడిసి) కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించి, ఎవరికైనా శరీరంపై మచ్చలు, ముద్రలు లేదా అనుమానాస్పద లక్షణాలు ఉన్నట్లయితే గుర్తించి వారి వివరాలను సేకరిస్తారని తెలిపారు. అనంతరం వైద్యాధికారి ద్వారా పరీక్షలు నిర్వహించి, కుష్టి వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ అయితే బాధితులకు తగిన అవగాహన కల్పించి, వ్యాధి పూర్తిగా నివారించేందుకు అవసరమైన చికిత్సలను ఉచితంగా అందిస్తామని పేర్కొన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి సహకరించి తమ శరీరంపై ఉన్న మచ్చలను చూపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సేకరించిన వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచి, బాధితులకు అవసరమైన చికిత్సలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం నేటి నుండి ఈ నెల 31వ తేదీ వరకు, ప్రతిరోజూ ఉదయం 6:00 గంటల నుండి 9:00 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం కుష్టి వ్యాధిపై అవగాహన కల్పించే కరపత్రాలను విడుదల చేస్తూ, ప్రజలు ఈ కరపత్రాల ద్వారా వ్యాధి లక్షణాలను తెలుసుకొని, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ మోహన్ సింగ్, స్థానిక వైద్యాధికారి డా. జునైద్ ఖాన్ తో పాటు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో వీబీ జీ రామ్ జీ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

**లోక్‌సభలో ప్రతులు చించి నిరసన తెలిపిన విపక్షం**
**వెల్‌లోకి దూసుకెళ్లి పప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన**
**మహాత్ముడి పేరు మార్పు దుర్మార్గమని విమర్శలు**
**గాంధీ ఆశయాలను ముందుకు తీసుకు వెళుతున్నమన్న శివరాజ్‌సింగ్**

**న్యూఢిల్లీ,డిసెంబర్18(జై భీమ్ న్యూస్):**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో 'వీబీ జీ రామ్ జీ' పేరుతో తీసుకువచ్చిన బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ప్రతిపక్ష ఎంపీల ఆందోళనలు, నిరసనల మధ్య ఈ బిల్లును ఆమోదించారు. అయితే, బిల్లును స్టాండింగ్ కమిటీకి పంపించాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకొచ్చి నిరసన వ్యక్తం చేశారు. విపక్ష సభ్యుల నిరసనలపై స్పందించిన స్పీకర్.. ఓం బిర్లా బిల్లుపై సుధీర్ఘంగా చర్చించారని చెప్పారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం' ఎంజీనరేగాను రద్దు చేసి దాని స్థానంలో కొత్త చట్టం తీసుకొచ్చేందుకు ఉద్దేశించిన 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్-గ్రామీణ్' (వీబీ జీ రామ్ జీ) బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ఈ బిల్లుపై చర్చ సందర్భంగా విపక్షాలు పెద్దఎత్తున నిరసన వ్యక్తంచేశాయి. వారి ఆందోళన నడుమ స్పీకర్ ఓటింగ్ నిర్వహించగా.. బిల్లు కు ఆమోదం లభించింది. ఈ సమయంలో విపక్ష ఎంపీలు వెల్‌లోకి వచ్చి నిరసన చేపట్టాయి. కొందరు ప్రతిపక్ష నేతలు 'వీబీ జీ రామ్ జీ' బిల్లు ప్రతులను చించి విసిరేశారు. ఈ గందరగోళం నేపథ్యంలో లోక్‌సభ శు క్రవారానికి వాయిదా పడింది.అంతకుముందు బిల్లు తీరుపట్ల మరింత ఆగ్రహానికి గురైన విపక్ష సభ్యులు.. బిల్లు ప్రతులను చించి పడేశారు. వీరి ఆందోళనల మధ్యే బిల్లు ఆమోదం పొందినట్లు స్పీకర్ ప్రకటించారు. ఇక లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో.. ఈ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా, డీఎంకే నాయకులు టీఆర్ బాలు, సమాజ్‌వాదీ పార్టీ నాయకులు ధర్మేంద్ర యాదవ్ సహా పలువురు విపక్ష పార్టీల సభ్యులు.. జీ రామ్‌జీ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించారు. బిల్లుకు వ్యతిరేకంగా సభలో ఆందోళన చేపట్టారు. ఈ పథకానికి మహాత్మాగాంధీ పేరును తొలగించడం అంటే జాతిపితను అవమానించడమేనని, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ బిల్లుతో రాష్ట్రాలపై మరింత భారం పడుతుందని ఆరోపించారు. మరోవైపు జీ రామ్‌జీ బిల్లును కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సమర్థించారు. బిల్లుపై లోక్‌సభలో మాట్లాడిన శివరాజ్ సింగ్.. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలకు నెహ్రూ పేరును పెట్టిందని గుర్తుచేశారు. ఇప్పుడు ఎన్డీయే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తోందని విమర్శించారు. ప్రభుత్వానికి పేర్లు మార్చాలనే దురుద్దేశం ఉందంటూ ప్రియాంక గాంధీ చేసిన వ్యాఖ్యలను సైతం ఆయన ఖండించారు. పేర్లు మార్చాలనే ఉద్దేశం కేవలం ప్రతిపక్ష పార్టీలకు మాత్రమే ఉందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని తమ ప్రభుత్వం కేవలం పనిపై మాత్రమే దృష్టి పెడుతోందని చెప్పుకొచ్చారు. అందరితో చర్చించిన తర్వాతే కొత్త చట్టాన్ని తీసుకువచ్చామని కేంద్రమంత్రి ఉద్ఘాటించారు. కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కామెంట్స్‌పై ప్రతిపక్ష సభ్యులు మరింత ఆగ్రహం వ్యక్తం చేశారు. పలువురు ఎంపీలు సభ వెల్‌లోకి ప్రవేశించి.. బిల్లుకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. బిల్లు ప్రతులను చించేశారు. ఈ సందర్భంగా స్పీకర్ ఓం ప్రకాశ్ బిర్లా మాట్లాడుతూ.. 'కాగితాలను చించివేయడానికి ప్రజలు మిమ్మల్ని ఇక్కడికి పంపలేదు. దేశం మిమ్మల్ని చూస్తోంది.' అని విపక్ష సభ్యులను హెచ్చరించారు. అంతకుముందు బిల్లుపై చర్చ సందర్భంగా విపక్షాల ఆరోపణలకు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ బదులిచ్చారు. మహాత్మాగాంధీ సిద్ధాంతాలకు అనుగుణంగానే మోదీ ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందన్నారు. బాపూ సిద్ధాంతాలను కాంగ్రెస్ సర్కారు చంపేసింది. కానీ, ఎన్డీయే ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తోంది. పీఎం ఆవాస్ యోజన, ఉజ్వల యోజన, స్వచ్ఛభారత్ మిషన్, ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలతో గాంధీజీ కలలను మేం సాకారం చేస్తున్నాం అని తెలిపారు. ఈ సందర్భంగా గత కాంగ్రెస్ పాలనపై ఆయన విరుచుకుపడ్డారు. తొలుత ఉపాధి హామీ పథకానికిఎన్ఆర్‌జిఎ అనే పేరు ఉండేది. ఆ తర్వాత 2009లో లోక్‌సభ ఎన్నికల సమయంలో ఓటర్లను ఆకర్షించేందుకు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకానికి మహాత్మాగాంధీ పేరు చేర్చింది. అంతేకాదు.. వారి హయాంలో ఈ పథకం అమలులో అనేక లోటుపాట్లు చోటుచేసుకున్నాయి. కూలీలపై ఎక్కువ ఖర్చు చేసి.. మెటీరియల్ కొనుగోలుకు తక్కువ వెచ్చించారని చౌహాన్ మండిపడ్డారు. పేరు మార్పుపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ విమర్శలను ప్రస్తావిస్తూ.. గతంలోనే అనేక పథకాలకు కాంగ్రెస్ గాంధీ-నెహ్రూ పేర్లు పెట్టిన విషయాన్ని గుర్తుచేశారు. పల్లె ప్రాంత నిరుపేదలకు ఉపాధి కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, గ్రామీణ ప్రాంతాల్లో సుస్థిర ఆస్తుల కల్పన, వనరుల ఉత్పాదకత, అభివృద్ధి లక్ష్యాలుగా దాదాపు రెండు దశాబ్దాల కిందట 'ఎన్ఆర్ఈజీఏ' చట్టాన్ని 2005లో అప్పటి యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చింది. తర్వాత 2009లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంగా పేరు మార్చారు. అనంతరం సభను వాయిదా వేశారు.

## మహాత్ముడిని అవమానించారు

**రాష్ట్రాలపై భారం మోపేలా బిల్లు: ప్రియాంకగాంధీ**

**న్యూఢిల్లీ,డిసెంబర్18(జై భీమ్ న్యూస్) :**

మహాత్మాగాంధీని అవమానించేందుకే కొత్తగా జి రామ్ జీ బిల్లును తీసుకుని వచ్చారని కాంగ్రెస్ ఎంపి ప్రియాంకగాంధీ ఆరోపించారు. సభ వాయిదా పడిన తరువాత పార్లమెంట్ వెలుపల ప్రియాంక గాంధీ వాద్రా మీడియాతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీ రామ్‌జీ బిల్లును ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయన్నారు. 'బిల్లులోని వివరాలను చదివిన ఎవరికైనా గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎలా పూర్తి కాబోతోందో అర్థమవుతుంది. ఈ బిల్లు వలన రాష్ట్రాలపై మరింత ఆర్థిక భారం పడనుంది. రాష్ట్రాలు ఆర్థికంగా ఇబ్బంది పడే అవకాశం ఉంది. నరేగా పథకం పేదలకు అండగా ఉండేది. కానీ, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన బిల్లు పేదలకు పూర్తి వ్యతిరేకంగా ఉంది.' అంటూ కేంద్ర ప్రభుత్వం తీరుపై ప్రియాంక తీవ్ర విమర్శలు చేశారు.

## సభలో విపక్షం తీరు దారుణం

**ప్రతులను చించివేయడం సభను అవమానించడమే**
**కేంద్రమంత్రులు బఘేల్, చిరాగ్ పాశ్వాన్**

**న్యూఢిల్లీ,డిసెంబర్18(జై భీమ్ న్యూస్) :**

కేంద్ర మంత్రి ఎస్పీ సింగ్ బఘేల్ మాట్లాడుతూ.. లోక్‌సభలో విపక్ష సభ్యులు వ్యవహరించిన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలో బిల్లు కాగితాలను చించివేశారని.. ఇది ఖండించాల్సిన అంశమన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యలకు చోటు లేదన్నారు. జీ రామ్‌జీ బిల్లుపై సుదీర్ఘంగా చర్చించారని.. అయినప్పటికీ విపక్ష సభ్యులు బిల్లు ప్రతులను చించడం దారుణమన్నారు. ప్రజల ప్రయోజనాల కోసమే ఈ బిల్లును తీసుకురావడం జరిగిందని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ మాట్లాడుతూ.. లోక్‌సభలో ప్రతిపక్ష సభ్యులు వ్యవహరించిన తీరు ఏమాత్రం ఆమోదనీయం కాదన్నారు. 'మీకు వ్యతిరేకించే హక్కు ఉంది. కానీ, ఈ రకమైన ప్రవర్తన సరికాదు. బిల్లు ప్రతులను చించివేయడం, విమానాలు తయారు చేయడం, స్పీకర్‌పై విసరడం సరికాదు. దేశంలోనే అతిపురాతన పార్టీగా చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ సభ్యులు.. ఇలా ప్రవర్తించడం గర్హనీయం. బిల్లుకు పెట్టిన పేరును విపక్ష సభ్యులు వ్యతిరేకిస్తున్నారు. కానీ, రాముడి పేరు ఆ మహాత్మా గాంధీకి ఎంతో ఇష్టమైన పేరు. ఆయన తుదిశ్వాస విడిచే సమయంలోనూ 'హే రామ్' అనే అన్నారు.' అంటూ కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో బలపడ్డాం

**బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు**

**యాదాద్రిభువనగిరి,డిసెంబర్18(జై భీమ్ న్యూస్):**

స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన బీజేపీ సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు పాల్గొన్నారు. దీనిలోభాగంగా ఆయన మాట్లాడుతూ.. ' యాదాద్రి భువనగిరి జిల్లాలో 4 సర్పంచులు 20 మంది ఉపసర్పంచ్లు 1000 వార్డులు గెలిచాం. రాష్ట్రంలో 900 సర్పంచులు 1200 ఉపసర్పంచ్లు 10,000 మంది వార్డులను గెలిచాం. గతంలో 162 సర్పంచ్ స్థానాలను ఉండేది. గ్రామీణ ప్రాంతాలలో కూడా బీజేపీ బలం పెరుగుతుంది. కాంగ్రెస్ పార్టీ అధికార బలంతో, అవినీతి, అరాచకంతో గెలిచింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం బీజేపీ పథకాల పేరు మార్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. బీఆర్ఎస్ పార్టీ పని అయిపోయింది వారి అవినీతి గురించి వారి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనలో మినిస్టర్ పీఏలు తుపాకులు పెట్టి బెదిరిస్తున్నారు, రాజ్యాంగం మీద గౌరవం లేని వ్యక్తి రాహుల్ గాంధీ. బీఆర్ఎస్ పార్టీనే ఫిరాయింపుల మొదటి ప్రోత్సహించింది. ప్రభుత్వం ఒత్తిడితో స్పీకర్ రాజ్యాంగం వ్యతిరేకంగా తీర్పు ఇచ్చారు. రాహుల్ గాంధీ సోనియాగాంధీ వారి వారి కేసులలో బెయిల్ పై ఉన్నారు. బీజేపీ వారిపై కేసు పెట్టలేదు దర్యప్తు సంస్థలు కేసు పెట్టాయి. మా పార్టీ కార్యాలయంలపై దాడి చేస్తే లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ వస్తే కాంగ్రెస్ పార్టీదే పూర్తి బాధ్యత' అని రామచంద్రరావు పేర్కొన్నారు.

## నాంపల్లి కోర్టుకు బాంబు బెదరింపు

**హైదరాబాద్,డిసెంబర్18(జై భీమ్ న్యూస్):**

నాంపల్లి కోర్టుకు బాంబు బెదిరింపు వచ్చింది. కోర్టులో బాంబు పెట్టామంటూ గుర్తుతెలియని వ్యక్తులు బెదిరింపులకు పాల్పడ్డారు. ఈ రోజు ఉదయం 11.30 గంటల ప్రాంతంలో బెదిరింపు మెయిల్‌ను పంపారు. నేడు రెండు గంటల సమయంలో కోర్టును పేల్చివేస్తామంటూ దుండగులు ఆ మెయిల్‌లో పేర్కొన్నారు. దాంతో కోర్టులో ఉన్న వారిని పోలీసులు బయటకు పంపిస్తున్నారు. కోర్టు హాల్స్ మొత్తం కాళీ చేపిస్తున్నారు. బాంబు బెదిరింపుతో ఒక్కసారిగా అలర్ట్ అయిన పోలీ సులు. వెంటనే బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ టీం రంగంలోకి దిగి తనిఖీలు చేపట్టారు. కోర్టు ఆవరణలో అణువణువూ గాలిస్తున్నారు. అయితే ఇప్పటివరకు ఎలాంటి పేలుడు పదార్థాలు లభించినట్లు అధికారిక సమాచారం లేదు.

## భర్త ఓడిన చోట భార్య గెలుపు

**సిద్దిపేట,డిసెంబర్18(జై భీమ్ న్యూస్):**

ఓడిన చోటే గెలవాలన్న సామెతను ఓ మహిళ రుజువు చేసింది. గత ఎన్నికల్లో భర్త ఓడిపోతే ఈ ఎన్నికల్లో పోటీ చేసి భార్య గెలిచింది. గత ఎన్నికల్లో సిద్దిపేట మండలంలోని చల్లాపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా రమేష్ పోటీ చేసి ఒక్క ఓటుతో ఓటమి పాలయ్యారు. ప్రస్తుత ఎన్నికల్లో అతని భార్య రోజా భారీ మెజారిటీతో విజయం సాధించారు. 2019లో చల్లాపూర్ సర్పంచ్ స్థానాన్ని బీసీ జనరల్‌కు కేటాయించారు. అప్పట్లో రమేష్ పోటీ చేసి ఒక్క ఓటుతో ఓటమి చెందారు. ప్రస్తుతం ఈ జీపీని బీసీ మహిళకు కేటాయించారు. దీంతో రమేష్ తన భార్య రోజాను కాంగ్రెస్ మద్దతుతో బరిలో దింపారు. ఆమె సమీప ప్రత్యర్థిపై 558 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు. గ్రామస్తులు రమేష్ దంపతులను ఘనంగా సన్మానించారు. దోమ మండలంలోని పెద్దతండాచిన్నతండా పంచాయతీలో బుధ వారం నిర్వహించిన సర్పంచ్ ఓట్ల కౌంటింగ్ నువ్వా..నేనా.. అన్నట్లుగా సాగింది. ఇక్కడ కాంగ్రెస్ బలపర్చిన నేనావత్ లక్ష్మణ్, బీఆర్ఎస్ మద్దతుతో ఆంగోత్ గోపాల్ బరిలో ఉన్నారు. వీరి మధ్య సాగిన ఉత్కంఠ పోరులో ప్రత్యర్థి లక్ష్మణ్‌పై మూడు ఓట్ల స్వల్ప తేడాతో గోపాల్ విజయం సాధించారు.

## ఒక్క ఓటుతో గెలిచిన కార్మికుడు

**జగిత్యాల,డిసెంబర్18(జై భీమ్ న్యూస్):**

మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో జగిత్యాల జిల్లాలో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. బుగ్గారం మండలం సిరికొండలో ముగ్గురు అభ్యర్థులు బరిలో నిలవగా.. ఖతార్ నుంచి ఏడాదిన్నర క్రితం స్వగ్రామానికి వచ్చిన పంచిత ధర్మరాజు స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల్లో ఆయన ఒక్క రూపాయి కూడా పంచకుండానే గెలవడం, అదీ తన సమీప ప్రత్యర్థిపై ఒకే ఒక్క ఓటుతో నెగ్గడం మరింత ఆసక్తిని రేపింది. తాను రెండేళ్ల ప్రాయంలోనే తండ్రిని కోల్పోయానని,. మా అమ్మ మల్లమ్మ కష్టపడి నన్ను ఇంటర్ వరకు చదివించిందన్నారు. నాకు భార్య, ఇద్దరు కొడుకులు. ఉపాధి కోసం 15 ఏళ్ల పాటు ఖతార్‌లో ఉన్నాను. గ్రామంలో సర్పంచ్‌గా పోటీ చేద్దామని 18 నెలల క్రితమే స్వగ్రామానికి వచ్చాను. అక్కడ తొలుత కూలీగా, డ్రైవర్‌గా, ట్రాన్స్‌పోర్టు ఉద్యోగిగా పని చేశాను. తెలంగాణ ప్రజాసమితి అసోసియేషన్ ద్వారా గల్ఫ్‌లో నివసిస్తున్న వారికి, బాధితులకు సహాయంగా పలు కార్యక్రమాలు నిర్వహించాను. దీంతో తాను మరింతగా గ్రామ సేవలో పాల్గొనేందుకు సర్పంచ్ ఎన్నికల్లో నిలబడి గెలిచానని అన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ దర్యాప్తునకు మరో సిట్

**నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ నాయకత్వం**

**హైదరాబాద్,డిసెంబర్18(జై భీమ్ న్యూస్):**

ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇప్పటికే ఈ కేసులో సిట్ విచారణ చేస్తుండగా, హైదరాబాద్ సీపీ సజ్జనార్ ఆధ్వర్యంలో సీనియర్ ఐపీఎస్ అధికారులతో మరో సిట్‌ను ఏర్పాటు చేస్తూ తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. సిట్‌లో రామగుండం కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, సిద్దిపేట కమిషనర్ ఎస్.ఎం.విజయ్ కుమార్, మాదాపూర్ డీసీపీ రితురాజ్, మహేశ్వరం డీసీపీ నారాయణ్‌రెడ్డి, గ్రేహౌండ్స్ గ్రూప్ కమాండర్ రవీందర్‌రెడ్డి, రాజేంద్రనగర్ అదనపు డీసీపీ కేఎస్ రావు, జూబ్లీహిల్స్ ఏసీపీ వెంకటగిరి, టీజీ న్యాబ్ డీఎస్పీ శ్రీధర్, హైదరాబాద్ మెట్రోలో పనిచేస్తున్న నాగేందర్ సభ్యులుగా ఉన్నారు. వీరు ఏంచేస్తారన్నది విధి విధానాలు రాలవాల్సి ఉంది.

## ప్రైవేట్ రంగంలో అణు విద్యుత్

**బిల్లుకు పార్లమెంట్ ఆమోదం**

**న్యూఢిల్లీ,డిసెంబర్18(జై భీమ్ న్యూస్):**

అణు ఇంధన రంగంలో ప్రైవేటు భాగస్వామ్యాన్ని అనుమతించే బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలిపింది. సస్టెయినబుల్ హార్నెసింగ్ అండ్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ న్యూక్లియర్ ఎనర్జీ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా- శాంతి పేరుతో రూపొందించిన ఈ బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలపగా.. గురువారం రాజ్యసభలో మూజువాణి ఓటుతో ఆమోదం పొందింది. భాగస్వాముల్ని అనుమతించడం వల్ల పెట్టుబడులు, ఉద్యోగావకాశాలు కూడా పెరుగుతాయని అధికారపక్షం చెబుతోంది. ఈ బిల్లుపై చర్చకు మంత్రి జితేంద్రసింగ్ సమాధానమిస్తూ.. ఇతర పునరుత్పాదక ఇంధన వనరులతో పోలిస్తే అణుశక్తి ద్వారా నిరంతరాయ విద్యుత్ సరఫరాకు ఆస్కారం ఉంటుందని చెప్పారు. భద్రత విషయంలో ఆందోళన అక్కర్లేదన్నారు. రేడియేషన్ వల్ల ప్రజలకు హాని జరిగినట్లుగా ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టంచేశారు. 2047 నాటికి 100 గిగావాట్ల అణు విద్యుదుత్పత్తిని సాధించాల్సి ఉందని గుర్తుచేశారు. ప్రైవేటు రాజ్యసభలో ఈ బిల్లుపై చర్చ సందర్భంగా ప్రైవేటు భాగస్వామ్యాన్ని విపక్ష ఎంపీలు తప్పుబట్టారు. దేశ సార్వభౌమత్వం, భద్రతపై దీనివల్ల ప్రభావం పడుతుందని తృణమూల్ ఎంపీ సాగరిక ఘోష్ ఆరోపించారు. ఈ బిల్లు చాలా ప్రమాదకరమని డీఎంకే ఎంపీ పీ విల్సన్ విమర్శించారు. ప్రైవేటుకు లాభాలు కట్టబెట్టడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తోందన్నారు. ఈ బిల్లును సెలక్ట్ కమిటీకి పంపించాలని డిమాండ్ చేశారు. పునరుత్పాదక ఇంధనం ఉండగా.. న్యూక్లియర్ పవర్‌పై అంత ఆసక్తి దేనికని ఆప్ ఎంపీ సందీప్ పాఠక్ ప్రశ్నించారు. ఇదే భాజపా గతంలో భారత్- అమెరికా అణు ఒప్పందాన్ని వ్యతిరేకించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. చైనా, ఫ్రాన్స్, రష్యా వంటి దేశాల్లో అణు ఇంధన రంగం ప్రభుత్వం చేతిలోనే ఉందని, అమెరికాలో మాత్రమే 80 శాతం మేర ప్రైవేటు భాగస్వామ్యం ఉందని పేర్కొన్నారు. అమెరికా మోడల్ మనలాంటి దేశాలకు ఏమాత్రం సరికాదన్నారు. ఈ బిల్లును జేపీసీకి పంపించాలని బీజేడీ ఎంపీ ముజిబుల్లాఖాన్ డిమాండ్ చేశారు.

## హీరా గ్రూప్‌నకు భారీ జరిమానా

**5కోట్ల జరిమానా విధించిన హైకోర్టు**

**హైదరాబాద్,డిసెంబర్18(జై భీమ్ న్యూస్):**

నౌహీరా షేక్‌కు చెందిన హీరా గ్రూప్‌నకు హైకోర్టు భారీ జరిమానా విధించింది. రూ.5 కోట్ల జరిమానా విధించిన న్యాయమూర్తి జస్టిస్ నగేశ్ భీమపాక... ఆ మొత్తాన్ని 8 వారాల్లో పీఎం సహాయ నిధికి జమ చేయాలని హీరా గ్రూప్‌ను ఆదేశించారు. కోర్టును తప్పుదోవ పట్టించేలా పిటిషన్ దాఖలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేసిన న్యాయమూర్తి.. భారీ జరిమానా విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పేదల నుంచి పెట్టుబడి పేరుతో డబ్బులు వసూలు చేసి తిరిగి చెల్లించలేదని హీరా గ్రూప్‌తో పాటు.. నౌహీరా షేక్ పైనా ఈడీ అధికారులు పీఎంఎల్ఏ కింద కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా ఈడీ అధికారులు హీరా గ్రూప్‌నకు చెందిన 59 ఆస్తులను అటాచ్ చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈ ఆస్తులను వేలం వేసేందుకు ఈడీ అధికారులు వెబ్ సైట్‌లో వివరాలు ఉంచారు. ఈనెల 26న వేలం వేయనున్నట్లు పేర్కొన్నారు. ఈడీ అధికారులు సరిగా వేలం నిర్వహించడం లేదని, ఆస్తుల విలువ తక్కువగా చూపించారని నౌహీరా షేక్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ వేలాన్ని రద్దు చేయాలని కోరారు. అప్పటి వరకు వేలం వేయకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ఇరువైపులా వాదనలు విన్న జస్టిస్ నగేశ్ భీమపాక.. పిటిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు పిటిషన్లు వేసి కోర్టు సమయ వృథా చేస్తున్నారన్న న్యాయమూర్తి.. ఈ మేరకు హీరాగ్రూప్‌నకు రూ.5కోట్ల జరిమానా విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## 22ఎ భూ వివాదాల పరిష్కారానికి ప్రాధాన్యత


**కావాలనే కొందరు భూవివాదాలు సృష్టించే యత్నం**
**విశాఖ, అనకాపల్లి తదితర జిల్లాల్లో భూ కబ్జాలపై చర్యలు**
**భూ వ్యవహారాల్లో రాజకీయ నేతల జోక్యం సహించం**
**కలెక్టర్ల సదస్సుల్లో సిఎం చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు**

**అమరావతి,డిసెంబర్18(జై భీమ్ న్యూస్):**

22ఎ భూముల వివాదాల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. వచ్చే కలెక్టర్ల భేటీలో 22ఎ భూముల వివాదాల పరిష్కారంపై తొలి ఎజెండాగా చేపడతామని ఆయన తెలిపారు. ఇదే సమయంలో రెవెన్యూ శాఖపై సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. కొందరు ప్రొఫెషనల్స్ కావాలనే భూవివాదాలు సృష్టించే యత్నం చేస్తున్నారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి వారిపై అవసరమైతే పీడీ యాక్ట్ పెట్టి కఠినంగా వ్యవహరించండని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. అలానే రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు నేరుగా ఓనర్లకు చేర్చేలా చర్యలు తీసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు. ఈ క్రమంలో రెవెన్యూ శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. గురువారం కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో భూ వివాదాలు, 22ఎ భూములపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. హౌసింగ్‌లో పొజిషన్ సర్టిఫికెట్లు త్వరితగతిన క్లియర్ చేయాలని అధికారులకు తెలిపారు. 20-30 ఏళ్లుగా నివసిస్తున్న ఇళ్లకు పొజిషన్ సర్టిఫికేషన్ జారీ చేయాలని సీఎం తెలిపారు. విశాఖ, అనకాపల్లి సహా ఐదారు జిల్లాల్లో భూ కబ్జాలు నియంత్రించండని, భూకబ్జా ఫిర్యాదులపై తక్షణం కలెక్టర్లు, ఎస్పీలు చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు తెలిపారు. నిందితుల్ని ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టకుండా చర్యలు తీసుకోండని ఎస్పీలకు చంద్రబాబు ఆదేశించారు. అలానే విశాఖలో భూ వివాదాల్లో నేతల జోక్యంపై డిప్యూటీ సీఎం పవన్ ప్రస్తావించారు. భూ వివాదాల్లో కొందరు రాజకీయ నేతల జోక్యం ఉంటోందని, ఆ అంశంలో తనకు ఫిర్యాదులు అందాయని సీఎం దృష్టికి పవన్ కల్యాణ్ తెచ్చారు. డిప్యూటీ సీఎం తెలిపిన అంశంపై సీఎం చంద్రబాబు స్పందిస్తూ.. భూ వివాదాల్లో రాజకీయ నేతల జోక్యాన్ని సహించొద్దని కలెక్టర్లు, ఎస్పీలను ఆదేశించారు. భూవివాదాల్లో రాజకీయ నేతలు జోక్యం చేసుకున్నారనే ఫిర్యాదులు రాకూడదని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.


జై భీమ్ POWER OF PEOPLE తెలుగు దినపత్రిక

# అల్లు అర్జున్ సిస్టర్‌గా మృణాల్ ఠాకూర్?



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, స్టార్ దర్శకుడు అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కబోయే భారీ చిత్రంపై బన్నీ ఫ్యాన్స్‌తో పాటు సినీ ఇండస్ట్రీలోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ ప్రాజెక్ట్ అనౌన్స్‌మెంట్ వచ్చినప్పటి నుంచే అధికారిక అప్‌డేట్స్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా ఈ సినిమాకు సంబంధించిన మరో క్రేజీ టాక్ సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. ఈ మూవీలో బాలీవుడ్ నటి మృణాల్ ఠాకూర్ కీలక పాత్రలో కనిపించనున్నట్టు ఇప్పటికే వార్తలు వచ్చాయి. అయితే తాజాగా వినిపిస్తున్న సమాచారం ప్రకారం, మృణాల్ ఠాకూర్ ఈ సినిమాలో అల్లు అర్జున్‌కు సిస్టర్ రోల్‌లో నటించబోతున్నారట. ఈ పాత్ర కథలో చాలా కీలకమైనదిగా, బలమైన ఎమోషనల్ టోన్‌తో సాగుతుందని టాక్. అన్న–చె÷–లలెల మధ్య బంధం, భావోద్వేగాలను అట్లీ తన మార్క్ స్టైల్‌లో చూపించబోతున్నాడని, ఈ పాత్ర ప్రేక్షకులను బాగా కనెక్ట్ చేస్తుందని అంటున్నారు. అయితే ఇది అధికారికంగా ధృవీకరించాల్సి ఉంది. నిజంగా మృణాల్ సిస్టర్ రోల్‌లో కనిపిస్తారా? లేక మరో షేడ్స్ ఉన్న క్యారెక్టర్‌లో వస్తారా? అన్నది వేచి చూడాల్సిందే.ఇక ఈ సినిమాకు సంబంధించిన మరో హైలైట్ ఏమిటంటే.. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పడుకోణె ఇందులో మెయిన్ హీరోయిన్‌గా నటించనుండగా, జాన్వీ కపూర్ మరో కీలక హీరోయిన్ పాత్రలో కనిపించనుంది. ఒకే సినిమాలో ఇంతమంది స్టార్ హీరోయిన్లు ఉండటం వల్ల ఈ ప్రాజెక్ట్‌పై మరింత క్రేజ్ పెరుగుతోంది.కథ విషయానికి వస్తే.. మాఫియా బ్యాక్‌డ్రాప్‌లో ఓ డాన్ చుట్టూ తిరిగే పవర్‌ఫుల్ కథను అట్లీ సిద్ధం చేశాడట. యాక్షన్, ఎమోషన్, డ్రామా అన్నీ సమపాళ్లలో ఉండేలా స్క్రిప్ట్‌ను రూపొందించినట్టు సమాచారం. అల్లు అర్జున్‌ను ఇప్పటివరకు ఎప్పుడూ చూడని విధంగా, ఒక కొత్త షేడ్స్ ఉన్న పాత్రలో చూపించేందుకు అట్లీ ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్టు తెలుస్తోంది. ఈ భారీ ప్రాజెక్ట్‌ను సన్ పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. ప్రొడక్షన్ వ్యాల్యూస్ విషయంలో ఏ మాత్రం రాజీ పడకుండా, హాలీవుడ్ రేంజ్‌లో సినిమాను తెరకెక్కించేందుకు ఎ÷–లాన్ చేస్తున్నారట. అంతేకాదు, ఈ సినిమాలో కొన్ని ప్రత్యేక గెస్ట్ రోల్స్ కూడా ఉండబోతున్నాయని టాక్. వాటి కోసం అట్లీ పలువురు స్టార్ నటులను సంప్రదించనున్నారని సమాచారం. ఆ గెస్ట్ రోల్స్‌లో ఎవరు కనిపిస్తారన్నది మరో ఆసక్తికర అంశంగా మారింది.

# రవితేజ మూవీకి చిరు వాయిస్ ఓవర్



మాస్ మహారాజా రవితేజ హీరోగా ఇటీవల చాలా చిత్రాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. అందులో ఏ చిత్రం కూడా పెద్దగా ప్రేక్షకులని అలరించలేకపోయింది. ఇప్పుడు ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన దర్శకుడు కిశోర్ తిరుమల దర్శకత్వంలో చేస్తున్న తాజా చిత్రం 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. ఇప్పటికే ఈ సినిమా అనౌన్స్‌మెంట్ నుంచే ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని రేపుతోంది. ఈ చిత్రంలో రవితేజ సరసన ఆషికా రంగనాథ్, డింపుల్ హయాతి హీరోయిన్లుగా నటిస్తుండగా, ఫుల్ లెంగ్త్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు బలమైన ఎమోషన్ కూడా ఉంటుందని టాక్ వినిపిస్తోంది. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమాలో రవితేజ పాత్రను ప్రత్యేకంగా పరిచయం చేస్తూ మెగాస్టార్ చిరంజీవి తన స్వరంతో వాయిస్ ఓవర్ ఇవ్వబోతున్నారని తెలుస్తోంది. సినిమాలో కీలకమైన సందర్భాల్లో రవితేజ పాత్ర గురించి వచ్చే వాయిస్ ఓవర్‌ను చిరంజీవి చెప్పనున్నారని, ఇది కథకు మరింత వెయిట్ పెంచడమే కాకుండా సినిమాపై బలమైన ముద్ర వేయబోతుందని ఫిల్మ్ నగర్ వర్గాలు చెబుతున్నాయి. చిరంజీవి వాయిస్ ఓవర్ ఉండటం వల్లే సినిమాపై అంచనాలు మరో స్థాయికి చేరుకున్నాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరోవైపు ఈ చిత్రానికి సంబంధించిన డిజిటల్, శాటిలైట్ హక్కుల డీల్స్ కూడా భారీ ధరకు పూర్తయ్యాయి. ప్రముఖ జీ గ్రూప్ ఈ సినిమా హక్కులను భారీ మొత్తానికి సొంతం చేసుకున్నట్లు సమాచారం. థియేట్రికల్ రిలీజ్ తర్వాత జీ5 ఓటీటీ ఎ÷–లాట్‌ఫామ్‌లో ఈ సినిమా స్ట్రీమింగ్‌కు రానుండగా, శాటిలైట్ ప్రసారాన్ని జీ తెలుగు మరియు జీ సినిమా ఛానల్స్ నిర్వహించనున్నాయి. జీ స్టూడియోస్ సమర్పణలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే భీమ్స్ మ్యూజిక్‌పై ఉన్న క్రేజ్‌కు తోడు రవితేజ ఎనర్జీ, కిశోర్ తిరుమల కథనం కలిసి ఈ సినిమాను హిట్ ట్రాక్‌లో నిలబెడతాయనే నమ్మకం వ్యక్తమవుతోంది. ఫ్యామిలీ ఆడియన్స్‌తో పాటు మాస్ ప్రేక్షకులను కూడా ఆకట్టుకునే అంశాలతో 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' సిద్ధమవుతోందని, రిలీజ్ దగ్గరపడే కొద్దీ ఈ సినిమాపై అంచనాలు మరింత పెరుగుతున్నాయని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# రెండు ఓటిటిల్లోకి సంతాన ప్రాప్తిరస్తు

ప్రేమ, కెరీర్, రిలేషన్‌షిప్స్ మాత్రమే కాదు, ఈతరం చెప్పలేనంత సున్నితమైన సమస్యలతో కూడా సంఘర్షణ పడుతోంది. అందులో ఒకటి సంతాన లేమి. బయటికి మాట్లాడాలంటే సంకోచం, లోపల వేల సందేహాలు, వందల ఒత్తిడులు. అలాంటి సున్నితమైన విషయాన్ని కథగా మలచుకున్న సినిమా 'సంతాన ప్రాప్తిరస్తు'. విక్రాంత్, చాందినీ చౌదరి జంటగా నటించిన ఈ సినిమాకు సంజీవ్ రెడ్డి దర్శకత్వం వహించాడు. నవంబర్ 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. అయితే ఇప్పుడి ఇదే చిత్రం తాజాగా రెండు ఓటీటీల్లో విడుదల కానుంది. 'అమెజాన్ ప్రైమ్ వీడియో', 'జియో హాట్‌స్టార్'లో ఈ నెల 19 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు ప్రకటించింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. చైతన్య (విక్రాంత్) సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. ఓ ఎగ్జామ్ సెంటర్ లో కల్యాణి (చాందిని చౌదరి) ను చూసి ప్రేమలో పడతాడు. ఇద్దరూ దగ్గరౌతారు. కల్యాణి తండ్రి ఈశ్వరరావు (మురళీధర్ గౌడ్) వీరి ప్రేమని వ్యతిరేకించడంతో ఇద్దరూ పారిపోయి పెళ్లి చేసుకుంటారు. త్వరగా బిడ్డని కనేస్తే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని భావిస్తాడు చైతు. కాకపోతే పిల్లల విషయంలో తన ప్రయత్నాలు ఫలించవు. దీంతో ఓ సంతాన సాఫల్య కేంద్రాన్ని ఆశ్రయిస్తాడు. వైద్య పరీక్షలు చేయించుకోగా చైతన్యకి ఓ సమస్య ఉన్నట్లు బయట పడుతుంది. తర్వాత ఏం జరిగింది? తన సమస్య కారణంగా చైతన్య ఎలాంటి పరిస్థితులు ఎదురుకున్నాడు? చివరకు చైతన్య, కల్యాణికి పిల్లలు పుట్టారా లేదా ?అనేది మిగతా కథ.



# హద్దుమీరిన అభిమానం

### నిధి అగర్వాల్‌కు చేదు అనుభవం

కొన్నిసార్లు అభిమానం హద్దులు దాటితే అది అభిమానంగా కాకుండా వేధింపుగా మారుతుంది. ముఖ్యంగా హీరోయిన్ల విషయంలో కొంతమంది అభిమానుల ప్రవర్తనపై ఇప్పటికే తీవ్ర విమర్శలు వస్తున్నాయి. తాజాగా ప్రభాస్ నటిస్తున్న 'రాజాసాబ్' హీరోయిన్ నిధి అగర్వాల్‌కు ఇలాంటి షాకింగ్ అనుభవమే ఎదురైంది. ఆమెను చుట్టుముట్టిన అభిమానులు తోసేసుకుంటూ హీరోయిన్‌పైకి ఎగబడిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ప్రభాస్ హీరోగా నటిస్తున్న హారర్ కామెడీ థ్రిల్లర్ 'రాజాసాబ్'లో ముగ్గురు హీరోయిన్లలో నిధి అగర్వాల్ ఒకరు. ఈ చిత్రంలోని 'సహన సహన' పాటను బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని లూలూ మాల్‌లో సాంగ్ లాంచ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు నిధి అగర్వాల్‌తో పాటు మరో హీరోయిన్ రిధి కుమార్ కూడా హాజరయ్యారు. సాంగ్ లాంచ్ కార్యక్రమానికి భారీగా అభిమానులు తరలివచ్చారు. ఈవెంట్ జరుగుతున్నంతసేపూ స్టేజ్ ముందు గుమిగూడిన అభిమానులు తోసుకుంటూనే కనిపించారు. అయితే ఈవెంట్ ముగిసిన తర్వాత పరిస్థితి మరింత దారుణంగా మారింది. నిధి అగర్వాల్ బయటకు వెళ్లే సమయంలో ఒక్కసారిగా అభిమానులు ఆమెపైకి ఎగబడారు. తోసుకుంటూ ముందుకు రావడం, చేతులు వేయడం వంటి ఘటనలు చోటు చేసుకున్నాయి. సెక్యూరిటీ సిబ్బంది తీవ్రంగా శ్రమించడంతో చివరికి నిధి అగర్వాల్ కారులోకి ఎక్కగలిగింది. కారులో కూర్చోగానే ఆమె 'ఓ మై గాడ్' అంటూ షాక్‌కు గురైన దృశ్యాలు వీడియోల్లో కనిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా, ప్రభాస్ నటిస్తున్న 'రాజాసాబ్' సినిమా 2026 సంక్రాంతికి విడుదల కానుంది. జనవరి 9న థియేటర్లలో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEEM,TV.COM